

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

చిత్తూరు తిరుపతి

ఆదివారం 23 నవంబర్ 2025










## స్వర్ణరథంపై

## కటాక్షం

# శ్రీ మహాలక్ష్మి



గరుడ వాహనంపై శ్రీ పద్మావతి అమ్మవారు



**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్** తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం సాయంత్రం అమ్మవారు స్వర్ణరథంపై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం 4.20 గంటల నుండి ఆలయ మాడ వీధుల్లో ఈ ఉత్సవం జరిగింది. కాంతులీనుతున్న స్వర్ణ రథంపై శ్రీ పద్మావతి అమ్మవారు విశేష స్వర్ణ, వజ్రాభరణాలను ధరించి భక్తులకు కనువిందు చేశారు. పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొని స్వర్ణరథాన్ని లాగారు.

వివరాలు 8లో..







జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ ఇతర అనుబంధ శాఖల ఆధ్వర్యంలో ఈ నెల 24 నుండి డిసెంబర్ 3 వరకు రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ ల సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ ఎనర్జీ అసిస్టెంట్, ఆదర్శ రైతు , ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ మిగతా 2లో..

## ఈ నెల 24 నుండి డిసెంబర్3 వరకు

# రైతన్నా మీకోసం





## తెలుగువారి గుండెల్లో నిలిచే

# ఏకైక నాయకుడు ఎన్టీఆర్

- అభివృద్ధిలో రాష్ట్రాన్ని నెంబర్ 1 చేయడమే చంద్రబాబు లక్ష్యం.
- కృష్ణా జలాలతో సస్యశ్యామలం కానున్న కుప్పం
- కుప్పానికి లిథియం బ్యాటరీ పరిశ్రమ.. 12 కోట్లతో ఆడిదాస్ సంస్థ రాక..

5లో..

## అర్హులైన పేదలకు, లబ్దిదారులకు

# సంక్షేమ పథకాలు అందించాలి

- అధికారులు చిత్తశుద్ధితో ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పేద బడుగు బలహీన వర్గాల ఉన్నతి కొరకు పనిచేయాలి
- దిశా చైర్మన్ తిరుపతి ఎం.పి. గురుమూర్తి
- దిశా సమావేశానికి గైర్హాజరు అయితే చర్యలు తప్పవు..
- జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్

**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** అర్హులైన పేదలకు కేంద్ర పథకాలు ప్రజలకు తప్పక అందించాలని, అధికారులు చిత్తశుద్ధితో ప్రజా సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పేద బడుగు బలహీన వర్గాల ఉన్నతి కొరకు పనిచేయాలని తిరుపతి ఎం.పి. దిశా చైర్మన్ ఎం. గురుమూర్తి అధికారులను ఆదేశించారు. తిరుపతి జిల్లా సమన్వయ అభివృద్ధి పర్యవేక్షణ కమిటీ సమావేశంలో గతంలో చర్చించిన పలు అంశాలపై తీసుకున్న చర్యలపై సంబంధిత అధికారులతో తిరుపతి పార్లమెంట్ సభ్యులు, దిశా చైర్మన్ ఎం. గురుమూర్తి, జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తో కలసి సమీక్ష నిర్వహించారు. మిగతా 5లో..



## ఈ నెల 24 నుండి డిసెంబర్ 3 వరకు రైతన్నా మీకోసం

మొదటిపేజీ తరువాయి

సభ్యులు, నీటి వినియోగదారుల సంఘ సభ్యులు మార్కెట్ కమిటీ సభ్యులతో కలిసి ప్రతి రైతు ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా అందచేయబడుతున్న పథకాల గురించి వివరించడం జరుగుతుందని తెలిపారు. అలాగే ముఖ్య మంత్రి పంచ సూత్రాలైన నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, (సాంకేతిక సాగు), వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు, ప్రపంచ మార్కెట్ గురించి రైతులకు తెలియజేయడం జరుగుతుందని అన్నారు. రబీ 2024 - 25 ఖరీఫ్ 2025 లో సాగు చేసిన పంటల గురించి రైతుల నుండి అభిప్రాయ సేకరణ, రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వైపు రైతులని మొగ్గు చూపేలా వివరించడం , రైతులను నూతన సాంకేతిక విధానాలు ఆచరించేలా చర్యలు తీసుకోవడం, రైతులచే యాప్ నందు నమోదు చేయించడం రైతుల వద్ద ఉన్నటు వంటి వ్యవసాయ పనిముట్ల వివరాలు మార్కెటింగ్ సౌకర్యాల గురించి వివరాలు సేకరించడం మొదలగు కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. కావున ప్రతి రైతు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ అమూల్య మైనటువంటి సూచనలు, అభిప్రాయాలు తెలియ పరచవలసినదిగా జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## బ్లడ్ డొనేషన్ పోస్టర్ల ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని పురస్కరించుకుని నవంబర్ 28న తేదీన ఎస్వీయూ హెల్త్ సెంటర్లో ఎస్ఎఫ్ఎ ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న బ్లడ్ డొనేషన్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు శనివారం వేరు వేరుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ రక్తదానం ఒక మహత్తర సేవ అని, ప్రతి విద్యార్థి సమాజం పట్ల బాధ్యతగా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. రక్తం ఒక మనిషి ప్రాణాన్ని రక్షించే అమూల్యమైన బహుమతి, ప్రతి వ్యక్తి రక్తదానం ద్వారా ఒక జీవితాన్ని కాపాడవచ్చని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యక్ష, కార్యదర్శులు నరసన్న, వినోద్, రాష్ట్ర యూనివర్సిటీల కో కన్వీనర్ అశోక్ కుమార్, మాతేశ్వరి, తిరుమలేష్, శ్రీకాంత్, గీతా, మాతేశ్వరి, ఆకాష్, భాస్కర్, నంద, శ్రావణి, తిప్పేస్వామి పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే నెలవల ఆదేశాలను పాటిస్తూ ..
## గ్రామాల్లో పార్టీని బలోపేతం చేస్తా...కొక్కు శంకరయ్య



**సూళ్లూరుపేట రూరల్, మేజర్‌న్యూస్:**తిరుపతి జిల్లా సూళ్లూరుపేట నియోజక వర్గం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఆదేశాల మేరకు సూళ్లూరుపేట మండలం లోని 19 పంచాయితీలలో తెలుగు దేశం పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా పంచాయతీలలో క్లస్టర్లను, ఇ న్చార్జీలను, అనుబంధ సంఘాల అద్యక్షులను ఎన్ను కోవడం జరిగిందని సూళ్లూరుపేట మండల పార్టీ అధ్యక్షులు కొక్కు శంకరయ్య పేర్కొన్నారు. ఇందులో భాగంగా శనివారం సూళ్లూరుపేట రైల్వే గేట్ సమీపంల్లో ఉన్న తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొక్కు శంకరయ్య మాట్లాడుతూ మండల పరిధిలోని 19 పంచాయితీలలో కిమిటీలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఎమ్మెల్యే విజయ శ్రీ ఆదేశాలకు అనుసరిస్తూ ఆమె ఆశయాలను ప్రజల ముందుకు తీసుకు పోయి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను గూర్చి ప్రజలకు తెలియ పరుస్తూ రాబోవు పంచాయితీ ఎన్నికలో అందరం కలిసి కట్టుగా పార్టీ గెలు కే లక్ష్యంగా పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాకం వెంకటసుబ్బయ్య, యస్ సి సిల్ అధ్యక్షులు ఎలింబేటి బుజ్జెయ్య, సర్పంచులు గొంజి వెంకటేశు,తిరుపాలు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఛాయా మార్తాండ శనీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** రామచంద్రపురం మండలం రాయల చెరువు పంచాయతీ చాయాపురంలో వెలిసి ఉన్న శ్రీ ఛాయామార్తాండ శ్రీ శనీశ్వరా లయంలో ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సందర్భంగా ఆలయ అర్చకులు స్వామివారిని ప్రాతః కాలంలో సుప్రభాతం సేవతో మేల్కొల్పారు. అనంతరం ఉదయం ఏడు గంటలకు స్వామివారికి అత్యంత ప్రీతికరమైన తైలాభిషేకం చేశారు. తదుపరి పాలు పెరుగు నెయ్యి పంచామృతం సుగంధ ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం చేశారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఆలయ ధర్మాధికారి ఉంగరాల సుబ్రహ్మణ్యం శర్మ శాస్త్రృత్తంగా శని నివారణ, శాంతి హెూమం, గణపతి హెూమం, నవగ్రహ శాంతి నివారణ హెూమం చేయించారు. ఆలయ ప్రాంగణంలో వెలసి ఉన్న అభయ హస్త ఆంజనేయస్వామికి తమలపాకలతో ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భక్తులచే గోపూజ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శని ప్రభావం కలిగి ఉన్న భక్తులు అష్టమ శని, అర్ధాష్టమ శని, ఏనాటి శని, శాంతి హెూమం, నవగ్రహ దోష నివారణ హెూమం, గణపతి హెూమం, చండీ హెూమం వారి వారి గ్రహ స్థితులను అనుసరించి ప్రతి శనివారం ప్రత్యేక పూజలు చేస్తామని తెలిపారు. అనంతరం వచ్చిన భక్తులకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందజేశారు. అన్నదాన వితరణ చేశారు.





## మైనారిటీ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

### - ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. శనివారం 50వ వార్డు పరిధిలోని ఏపీ రెసిడెన్షియల్ మైనారిటీ బాలికల పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలో సౌకర్యాలపై హెచ్ఎం శోభతో మాట్లాడారు. ప్రస్తుతం అద్దె భవనంలో నడుస్తున్న పాఠశాలను.. కణ్ణన్ పాఠశాలలోని భవనాల్లోకి మార్చేందుకు కలెక్టర్, రాష్ట్ర విద్యా శాఖ మంత్రి లోకేష్ బాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. విద్యార్థులకు రెండు గీజర్లను సొంత నిధులతో అందించారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

## విశ్రాంతి ఉద్యోగుల భవనం నందు కంటి వైద్య శిబిరానికి స్పందన



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎం ఎస్ ఆర్ థియేటర్ వెనుక వైపు ఉన్నవిశ్రాంత ఉద్యోగుల భవనం నందు ఏర్పాటుచేసిన కంటి వైద్య శిబిరానికి శనివారం మండల పరిధిలోని కంటి సమస్య ఉన్న వారు హాజరై తమ కంటిని పరీక్షించుకున్నారు ఈ శిబిరం నందు చెన్నై శంకర్ నేత్రాలయ హాస్పిటల్ డాక్టర్లు కంటి పరీక్షలు నిర్వహించారు .అవసరమైన వారికి ఆపరేషన్ చెన్నైలోని తమ ఆసుపత్రి నందు ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు.

## ఎమ్మెల్యే కలికిరి మురళీమోహనని మర్యాదపూర్వకంగా కలిసి దేవరాజు, లోకేష్, ఆరోగ్య సమస్య గురించి వినతి పత్రం

**బంగారుపాళ్యం, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజవర్గం కు సంబంధించిన పలు మండలాల్లో శనివారం పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ బంగారుపాలెం మండలముకు సంబంధించిన దేవరాజు, లోకేష్, ఆరోగ్య సమస్యలు ఎమ్మెల్యే కలికి మురళీమోహన్ కు వివరంగా తెలియజేయడం జరిగింది. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి సీఎం రిలీజ్ ఫండ్ నుంచి వేగవంతంగా ఆర్థిక సహాయం అందేలాగా చేస్తామని హామీ ఇచ్చారు మరియు బంగారు పాల్యం లో ప్రతి శనివారం పలు గ్రామాల నుంచి మార్కెట్కు సంత లోకి వచ్చి రైతులు మరియు వ్యాపారదారులకి మరుగుదొడ్లు సౌకర్యం లేదు చాలా అవస్థలు పడుతున్నారు ఈ విషయాన్ని జనసేన సీనియర్ నాయకులు పవన్ కుమార్ , కిరణ్ విహారి , అనిల్ కుమార్, కిషోర్ కుమార్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది ఆయన సానుకూలంగా స్పందించి తొందరలోనే పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని జనసేన నాయకులకి హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే కి జనసైనికులు జనసేన నాయకులు తరఫున బంగారు పాల్యం మండలం తరపున ధన్యవాదాలు తెలియజేశారు.



## మదర్ థెరిసా కళాశాలలో జాబ్‌మేళా



**పలమనేరు, మేజర్ న్యూస్:** మదర్ తెరిసా విద్యాసంస్థలు నందు 22వ తేదీ జాబ్ మేళా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి, చైర్మన్ ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ మేళా నందు 21 ప్రముఖ కంపెనీలు ఉపాధి కల్పనకు విచ్చేయగా సుమారు 1, 740 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మదర్ తెరిసా ఇంజనీరింగ్, డిగ్రీ, ఎంబీఏ, ఎంసీఏ, విద్యార్థులతోపాటు పలమనేరు పరిసర ప్రాంతాల విద్యాసంస్థల విద్యార్థులు కూడా పాల్గొన్నారు. సంస్థల చైర్మన్ ఎంఆర్ సునీల్ మాట్లాడుతూ.... మదర్ తెరిసా కళాశాల తమ విద్యార్థులకు విద్యతోపాటు ఉపాధి కల్పించడం ముందంజలో ఉంటుందన్నారు. కరస్పాండెంట్ డాక్టర్ ఎం రవీంద్రబాబు మాట్లాడుతూ... యువతకు నైపుణ్యం చాలా అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ రాజేందర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ తోపాటు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## కర్ణాటకలో దోపిడి.. కుప్పంలో రికవరీ

**కుప్పం,మేజర్ న్యూస్:** బెంగళూరులో జరిగిన 7 కోట్ల దోపిడీ కేసులో నిందితుడు కూర్మాయిపురం నవీన్ ను కర్ణాటక పోలీసులు గుర్తించారు. కర్ణాటక రాష్ట్రం బెంగళూరులో దోపిడీకి గురైన రూ.7 కోట్ల నగదును కుప్పంలో కర్ణాటక పోలీసులు రికవరీ చేశారు.కూర్మాయిపల్లెకు చెందిన నవీన్ బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. ఈ దోపిడీ కేసులో నవీన్ ఉన్నట్లు గుర్తించిన కర్ణాటక పోలీసులు కుప్పం పోలీసుల సహకారంతో కూర్మాయిపల్లిలో తనిఖీ చేపట్టారు.నవీన్ ఇల్లు తాళం వేసి ఉండగా తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లారు. అక్కడ రూ.5.56 కోట్ల మేర నగదు రికవరీ చేసుకొని కర్ణాటక పోలీసులు తీసుకొనివెళ్లారు. ఈ ఘటన పై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## కరకంబాడిలో దొంగతనం

**రేణిగుంట మేజర్ న్యూస్:** రేణిగుంట మండలం తారకరామా నగర్లోని అమరరాజా ఫ్యాక్టరీ క్వార్టర్స్లోని ఓ ఇంట్లో జరిగిన దొంగతనం స్థానికంగా కలకలం రేపింది. శనివారం గుర్తించిన యజమానులు అర్బన్ పోలీసులకు సమాచారం అందించడంతో వెంటనే పోలీసులు, క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్ ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలను సేకరించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు బాధితుల నుండి వివరాలు అడిగి తెలుసుకోగా 450 గ్రా. బంగారం, 3 కిలోల వెండిని అపహరించారు అని గుర్తించారు. సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ దర్యాప్తు కొనసాగుతోంది.

## రెయిన్‌బో పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్



**రేణిగుంట, మేజర్‌న్యూస్:** పిల్లల్లో ఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని చిన్నా రులలో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు రేణిగుంట రెయిన్‌బో పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫ రెన్స్ కార్యక్రమం చేపట్టారు. పాఠశాల అధినేత అథావుల్లా ఖాన్, అకా డెమిక్ డైరెక్టర్ ఆరీఫ్ , ప్రిన్సిపాల్ షెహోర్ బాను ఆధ్వర్యంలో శని వారం నిర్వహించారు. ఈ సందర్భంగా రెయిన్బో పాఠశాల అధినేత అథావుల్లా ఖాన్మా డుతూ..విద్యార్థులు తమ తరగతుల్లో నేర్చుకున్న విషయాలను వివిధ ప్రాజెక్టుల రూపంలో విద్యార్థులు తల్లిదండ్రులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ.. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల సృజనాత్మకత, కమ్యూనికేషన్ నైపు ణ్యాలు తల్లిదండ్రులగా మాకు ఎంతగానో ఆనందం ఇస్తున్నాయని తెలి పారు. అలాగే కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులు, ఉపా ధ్యాయులకు పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

## మిని గురుకుల పాఠశాలకు తాగునీటి ట్యాంకు

**గూడూరు, మేజర్‌న్యూస్:** శ్రీ కృష్ణ సేవా సమితి దాతృత్వంతో మిని గురుకులంలో తాగు నీరు సదుపాయాలు ఏర్పాటు చేశారు. శనివారం దాత డాక్టర్ మయూరి శ్యామ్ యాదవ్ గిరిజన గురుకుల పాఠశాల (మినీ గురుకులం) నందు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో తన తల్లి బండి వనమ్మ 4వ వర్ధంతి సందర్భంగా పాఠశాలకు త్రాగు నీటి సదుపాయాలు ( సింటెక్స్ ట్యాంక్ , కుళాయిలు , పైప్ లైన్ )మొదలగునవి అందచేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లురెడ్డి, దశరథరామిరెడ్డి, మేరీ ప్రియత, రజనీకుమారి, రోటేరియన్స్ పాల్గొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సెక్రెటరీ మల్లు విజయ్ కుమార్ రెడ్డి హెచ్‌ఎం కెవి రజిని కుమారి, సీనియర్ రోటోరియన్స్ బాలకృష్ణ రాజు, టి సురేష్ 1రెడ్డి, కె నాగసునీల్, నిరంజన్ రెడ్డి, రోటరీ మేనేజర్ బలరాంరెడ్డి ఉపాధ్యాయునులు అంకమ్మ, లావణ్య, నాగూరమ్మ, రమణమ్మ, చంద్ర, పద్మావతి, లలిత, వనమ్మ, కల్పన, రాజేశ్వరి, విద్యార్థునులు పాల్గొన్నారు.




## రైతు సత్యనారాయణకు ఘన సన్మానం

**తడ, మేజర్‌న్యూస్:** ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించి వివిధ రకాల దేశీయ వరి విత్తనాలు గో ఆధారిత వ్యవసాయం ద్వారా సాగు చేస్తూ సొంతంగా మార్కెటింగ్ చేస్తున్న రైతు సత్యనారాయణను ఘనంగా సన్మానించారు. తడ మండలం కాదలూరు రైతు సేవా కేంద్రం నందు సూళ్లూరుపేట వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ తడ సూళ్లూరుపేట దొరవారి సత్రం మండలాల రైతు సేవ కేంద్రం పరిధిలోని విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లకు ప్రకృతి వ్యవసాయంపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం జిల్లా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది వ్యవసాయ శాఖ సంయుక్తంగా నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయంలో అనుసరించవలసిన పద్ధతులు కషాయాన్ని తయారీ విధానం గురించి రాజీలేని సూత్రాలు వివరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి నెల్లూరు జిల్లాల డివిజనల్ యాంకర్ రవిచంద్ర ప్రసాద్, సూళ్లూరుపేట ఏడిఏ కాంచన, ఏవో కిరణ్, స్వామి కొండయ్య, సత్యనారాయణ, షబీనా పాల్గొన్నారు.



## పిడుగుపాటుకు యువకుడు మృతి

**వెంకటగిరి, మేజర్‌న్యూస్:** మండలంలోని యాతలూరు గ్రామం నందు విషాదం చోటు చేసుకుంది.ఎస్టీ కాలనీకి చెందిన కొందరు పొలం పనులకు వెళ్లారు.ఈ సమయంలో హఠాత్తుగా పిడుగు పడింది. ఈ ఘటనతో అక్కడే పనిచేస్తున్న రెడ్డిపల్లి మహేష్ (25) మృతి చెందాడు మరొకరికి గాయాలు అయ్యాయి.గాయపడిన వ్యక్తిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.సేవ పంచనామా నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## వ్యవసాయం మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పి ఆర్ గెస్ట్‌లో శ్రీకాళహస్తి వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడుకు శ్రీకాళహస్తి పట్టణం ముస్లిం సహోదరులు ఘనంగా శాలువాతో సన్మానించారు. వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్గా. మహమ్మద్ షఫీ కు ఇచ్చినందుకు చైర్మన్ కి శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషాన్ని మైనారిటీలు వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షాకీర్ అలీ. టౌన్ బ్యాంక్ చైర్మన్. ఖాదర భాష. ముస్లిం నాయకులు ఖలీల్ భాషా. జహీర్ అహ్మద్. మీర్జా. మస్తాన్. ఐ టి డి పి ఖాదర్, షఫీ , మహమ్మద్ రఫీ, నయీమ్, అల్లబక్షు, సాజిద్, ఫుజైల్, సోహైల్, ఆఫ్రిద్,అల్ల బాకష్, ఫకృద్దీన్ టౌన్ ఇర్ఫాన్,బ్యాంక్ డైరెక్టర్ దొరబాబు మాజీ వైస్ చైర్మన్ మిన్నల రవి తదితర నాయకులు పాల్గొన్నారు.



# నగర అభివృద్ధి ప్రధాన లక్ష్యం : ఎమ్మెల్యే గురజాల

**చిత్తూరు ప్రతినిధి, మేజర్ న్యూస్:** చిత్తూరు నగరపాలక సంస్థ పరిధిలో 50వ వార్డులో నూతనంగా నిర్మించిన రెండు సిమెంట్ రోడ్లను ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ శనివారం ప్రారంభించారు. నగర పాలక పరిధిలో 50వ వార్డులో పంచాయతీ ఆఫీస్ కార్యాలయం వద్ద రూ.9.95 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును, ఆర్ అండ్ బి కాలనీలో స్థానిక ఏపీ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల వద్ద రూ.10 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును ఎమ్మెల్యే, మేయర్ ఎస్.అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత,ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు పూజలు నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరంలో అభివృద్ధి పనులు గతంలో ఎన్నడూ లేనంతగా జరుగుతున్నాయన్నారు. నగర ప్రజల ప్రాథమిక అవసరాలైన రోడ్లు, కాలువలు, వీధి దీపాల ఏర్పాటు పనులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం వార్డుల్లో కనీస మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాకే క్షేత్రస్థాయిలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ పి నరసింహ



ప్రసాద్, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, ఎంహెచ్వో డా. లోకేష్, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, కాజూరు బాలాజీ, తెదేపా నాయకులు వెంకటేష్ యాదవ్, లోకేష్ రెడ్డి, నవీన్ కుమార్, నళిని, ఉదయ్, ఈశ్వర్, లీలావతి, తెదేపా, నగర, మహిళా విభాగం, నియోజకవర్గ కమిటీ నాయకులు, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలలో మరింత రుచికరమైన అన్నప్రసాదాలు

**– ప్రత్యేకంగా రవ్వ కేసరి అన్న ప్రసాదాలపై భక్తుల ప్రశంస**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే వేలాది మంది భక్తులకు టీటీడీ మరింత రుచికరమైన అన్న ప్రసాదాలు అందిస్తోంది. టిటిడి అందిస్తున్న అన్న ప్రసాదాల నాణ్యత, రుచిపై భక్తులు ప్రశంసించారు. టిటిడి చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ఆదేశాల మేరకు, జేఈవో వి. వీరబ్రహ్మం పర్యవేక్షణలో టీటీడీ అన్నప్రసాద విభాగం అమ్మవారి బ్రహ్మోత్సవాలలో ప్రత్యేకంగా రవ్వ కేసరి వడ్డిస్తోంది. తిరుచానూరులోని తోళ్లప్ప గార్డెన్ లోని అన్నప్రసాద భవనంలో ప్రతిరోజు ఉదయం దాదాపు 2000 మందికి పొంగలి, ఉప్మా, వడ, చెట్నీ, సాంబారు అందిస్తున్నారు. మధ్యాహ్నం, రాత్రి దాదాపు 10 వేల మందికి సాంబారు, రసము, చక్కెర పొంగలి, గోంగూర పచ్చడి, నిమ్మ కాయ ఊరగాయ, పప్పు, నెయ్యి, కర్రీ ప్రత్యేకంగా రవ్వ కేసరి వడ్డిస్తున్నారు.

**పంచమి తీర్థానికి మరింత రుచికరమైన అన్నప్రసాదాలు**

శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో అత్యంత ప్రముఖమైన పంచమి తీర్థానికి విచ్చేసే వేలాది మంది భక్తులకు మరింత రుచికరమైన అన్నప్రసాదాలు అందించేందుకు టీటీడీ ఏర్పాట్లు చేపట్టింది. ఇందులో భాగంగా భక్తులు వేచి ఉండే 5 హోల్డింగ్ పాయింట్లైన నవజీవన్ కంటి ఆసుపత్రి ప్రక్కన, జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రాంగణం, పూడి రోడ్డు, తోళ్లప్ప గార్డెన్, గేట్ నెంబర్ 4 వద్ద ఫుడ్ కౌం టర్లు ఏర్పాటు చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్నప్ర సాదాలు పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగం గా 24వ తేదీ సాయంత్రం 5 హోల్డింగ్ పాయింట్లలో సుండలు, బిసి బేలె బాత్, పులిహోర, రాత్రి ఉప్మా, బాదంపాలు, బిస్కెట్ ప్యాకెట్లు అందివ్వనున్నారు. అదేవిధంగా 25వ తేదీ ఉదయం 6:30 గంటలకు బాదం పాలు , బిస్కెట్, పొంగలి, ఉప్మా, మధ్యాహ్నం బిసిబేలె బాత్, పెరుగన్నం, వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు శ్రీవారి సేవకుల సహకారంతో అందించేందుకు టీటీడీ విస్తృత చర్యలు చేపట్టింది.

## నేడు భగవాన్ సత్యసాయిబాబా జయంతి

**– శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ టీ భవాని ప్రసాద్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి ఆదివారం ఘనంగా నిర్వ హిస్తున్నాము. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి100 వజయంతిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించడం జరిగింది. ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీకాళహస్తి పట్టణం పురపాలక సంఘంలో భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జయంతి కార్యక్రమం నిర్వహించ బడును అని శ్రీకాళహస్తి మున్సిపాలిటీ కమిషనర్ భవానీ ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీకాళహస్తి పురపాలక సంఘంలో అన్ని విభాగాధిపతులు. అంతర్గత, బహిర్గత సిబ్బంది, మెప్మా సిబ్బంది ఆదివారం ఉదయం 10:40 నిమిషాలకు కచ్చితంగా హాజరు కావాలని కోరారు.

## రుయా ఆసుపత్రిలో పాలియేటివ్ కేర్ శిక్షణ కార్యాలయము

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎస్ వి వైద్య కళాశాల,రుయా ఆసుపత్రిలో పాలియేటివ్ కేర్ శిక్షణ కార్యాలయం ప్రారంభించారు ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు ప్రిన్సిపాల్ డాక్టర్ జి రవి ప్రభు, ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ దగ్గుబాటి శ్రీహరి రావు, తిరుపతి జిల్లా బిజెపి అధ్యక్షులు సామంచి శ్రీనివాస్, రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జె. రాధ, ప్రసూతి వైద్యశాల సూపరిటెండెట్ డాక్టర్ ప్రమీలా, తిరుపతి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బాలకృష్ణ నాయక్, తిరుపతి రోటరీ క్లబ్ సభ్యులు, బిఆర్ శ్రీధర్ డిస్టిక్ గవర్నర్ రోటరీ క్లబ్, ప్రెసిడెంట్ రాజేంద్ర శెట్టి, సెక్రటరీ శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు,ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.రవి ప్రభు మాట్లాడుతూ ఈ పాలేటివ్ కేర్ ట్రైనింగ్ సెంటర్ ను ప్రారంభిస్తూ, క్యాన్సర్ రోగులు యొక్క సహాయకులకు, ఇక్కడ స్పెషలిస్ట్ డాక్టర్ ద్వారా శిక్షణ ఇప్పించి క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఏ విధంగా సహాయ పడాలి, వారికి శిక్షణ, అవగాహన కల్పించి మారుమూల ప్రాంతాల్లో ఇంటివద్దె క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు చికిత్స అందించే విధానం గురించి పూర్తిగా వివరించబడునని తెలిపారు. ఈ యొక్క పెలెటివ్ కేర్ శిక్షణ కార్యాలయాన్ని మొట్టమొదటిసారిగా రుయా ఆసుపత్రి నందు 1976 వైద్య విద్యార్థుల ఓల్డ్ అల్యూమిని బ్యాచ్ తిరుపతి రోటరీ క్లబ్ సహాయంతో దీన్ని ప్రారంభించడం జరిగిందని రుయా సూపర్నెంట్ ఈ సందర్భంగా తెలిపారు.

## పార్టీ బలోపేతానికి అనుబంధ కమిటీలు కీలకం



**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ బలోపే తానికి మండల స్థాయిలో అనుబంధ కమిటీలు చాల కీలక మని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సంచి కృష్ణయ్య అన్నారు.మండలంలోని కొత్తూరు టీడీపీ కార్యాలయ ప్రాంగణంలో మండలంలోని 24 పంచాయతీలో ఉన్న టీడీపీ నాయకులతో కార్యకర్తలతో వారు సమావేశం ఏర్పాటు చేశారు.ప్రశాంతత వాతావరణంలో మండల నాయకులతో కార్యకర్తలతో చర్చలు జరిపి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అనుబంద కమిటీలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనుబంధ విభాగాల్లో చురుగ్గా పనిచేసేందుకు ప్రతి గ్రామం నుంచి కార్యకర్తలు ముందుకు రావాలన్నారు. కార్యక్ర మంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణా రెడ్డి,స్వర్ణ ముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, స్వర్ణముఖి ఆనికట్టు ప్రాజెక్ట్ కమిటీ మాజీ చైర్మన్ పేరం రమేష్ నాయుడు, చిల్లకూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం చైర్మన్ కేవి నాయుడు,నాయుడుపేట వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మన్ కిలారి గోపి, రాష్ట్ర సర్పంచ్ ల సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి,ఉమ్మడి నెల్లూరు జిల్లా సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కందమూడి శివకుమార్,నాయకులు పాలచురు సుబ్బ రామయ్య,శిరసనంభేటీ చైతన్య కృష్ణా రెడ్డి, అక్కరపల్లి మాధవ్ రెడ్డి, వేలూరు హరి నాయుడు,పునబాక పోలయ్య, దువ్వూరు రాకేష్ రెడ్డి, సన్నారెడ్డి వేణు రెడ్డి,నేలవల్లి సిద్దులయ్య నాయుడు, నర్రావుల లోకేష్ నాయుడు,ఉదయ్ నాయుడు, గంగా బత్తిన శ్రీనివాసులు,తాళ్ల యుగంధర్ గౌడ్,వేలూరు రమణయ్య మల్లు ప్రసాద్ కాంద్ర రమణయ్య, మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా అభివృద్ధి కమిటీ సమావేశం : ఎంపీ గురుమూర్తి పలు సూచనలు

### కలత్తూరు గ్రామ పునరుద్ధరణకు కోటి రూపాయల ఎంపీ నిధులు కేటాయిస్తామని ప్రకటన



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం (దిశ) శనివారం తిరుపతి జిల్లా కలెక్టరు సమావేశ మందిరంలో జరిగింది. ఈ సమావేశంలో దిశ కమిటీ ఛైర్మన్ హెూదాలో తిరుపతి ఎంపీ గురుమూర్తి పాల్గొన్నారు. తిరుపతి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు సమస్యలు చర్చకు వచ్చాయి. కలత్తూరు గ్రామ పునరుద్ధరణకు 1 కోటి రూపా యల ఎంపీ నిధులు కేటాయిస్తామని తెలియజేశారు. కలత్తూరు, కలత్తూరు హరిజనవాడ, పాతపాలెం గ్రామాలలో జరిగిన నష్టానికి సరైన పరిహారం అందించాలని ఎంపీ సూచించారు. ఈ వరదలో గ్రామంలోని అందరి ఇళ్లలోని గ్యాసు సిలిండర్లు కూడా కొట్టుకు పోయాయని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ వారు సిఎస్ఆర్ కింద వారికి మరలా సిలిండర్లు ఉచితంగా ఇవ్వాలని కోరారు. దళితులు, వెనుకబడిన వర్గాలు ఎక్కువగా నివసించే గ్రామాలను అభివృద్ధి చెందిన ఆదర్శ గ్రామాలుగా మార్చేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం కోసం వెచ్చించవలసిన రూ.10కోట్ల నిధులను ప్రణాళికాబద్ధంగా ఉపయో గించుకోవాలని సూచించారు. ఎంపీ నిధులతో చేపట్టే పనులకు ఫీజబిలిటీ రిపోర్ట్, బిల్లుల చెల్లింపు ప్రక్రియలో జాప్యం జరుగు తుందని, లోపాలు సరిచేసుకొని ఒక నిర్దిష్టమైన ప్రణాళికా రూపొం దించాలని ఆదేశించారు. సాగరమాల రహదారులు నిర్మిస్తున్న ప్రాంతాలలో సర్వీసు రోడ్లు నిర్మించకపోవడం వలన ఆ ప్రాంతాలు అభివృద్ధి సంగతి ఎలా ఉన్నా రైతులు పంట పొలాలలోకి వెళ్లాలన్నా ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందన్నారు. మరోసారి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక పంపవలసిందిగా కలెక్టరుని కోరగా ఆయన తన సమ్మతిని తెలియజేశారు. తిరుపతి జిల్లాలో కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధి (సిఎస్ఆర్) కింద సుమారు రూ.180కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా, ఎక్కడో ఖర్చు చూపుతున్నారని, కనీసం 40 శాతం నిధులు జిల్లాలో ఖర్చు చేసే విదంగా చర్యలు తీసుకోవాలని కలెక్టరుని కోరారు. ఆ నిధులను అత్యవసర సమయాలలో వినియోగించుకోవచ్చని ఎంపీ తెలిపారు. అంగన్‌వాడీ పిల్లల్లో జన్యులోపాలతో ఉండే వారిని ఎంత మందిని గుర్తించారని ఎంపీ ప్రశ్నించగా అందుకు అధికారులు సమాధానం ఇస్తూ ప్రస్తుతానికి చంద్రగిరి నియోజకవర్గంలోని మూడు పంచాయితీలలో పైలట్ ప్రాజెక్టు కింద ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ ప్రాజెక్టు జిల్లా మొత్తం అమలు చేయాలని ఎంపీ కోరగా విడతాల వారీగా జిల్లా మొత్తం విస్తరిస్తామని జిల్లా కలెక్టరు తెలిపారు.

# రక్తదానంతో ప్రాణదాతలు కావాలి

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అత్యవసర పరిస్థితుల్లో ఒక యూనిట్ రక్తదానం చేసి ఒక నిండు ప్రాణాన్ని కాపాడి ప్రాణదాతలుగా కావాలని వెటర్నరీ సైన్స్ కళాశాల డిన్ డాక్టర్ వి.వైకుంఠరావు, అసోసియేట్ గ్రీన్ డాక్టర్ పి.జగపతి రామయ్య పిలుపునిచ్చారు. వెటర్నరీ సైన్స్ కళాశాల పరీక్ష హాల్లో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం శనివారం నిరూపించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన మహెూన్నత సేవలో భాగస్వాములైన రక్తదాతలను వారు అభినందించారు. ప్రతి యూనిట్ రక్తం మూడు ప్రాణాలను కాపాడగలదని పేర్కొన్నారు. ఇందులో43 మంది స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసిన దాతలను అభినందించి ప్రోత్సాహక సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, తిరుపతి ఖజానాధికారి ఎం.వెంకట సుబ్బారావు, ఎన్ఎస్ఎస్ అధికారులు డా.స్వేథ, డా.స్వేథకాంతి, డా.టి.వి.చైతన్య కుమార్, డా.ఎ.తేజ, కళాశాల అధ్యాపకులు డా.సుదీర్, డా.మురళి, డా.ఎం.శ్రావంతి, డా. యు.వినోద్ పాల్గొన్నారు.



# రోసనూరులో రెజ్లింగ్ జట్టు ఎంపికలు

**పెళ్లకూరు, మేజర్‌న్యూస్:** సోమవారం 24వ తేదీన పెళ్లకూరు మండలంలోని రోసనూరు రాజుపాలెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో రెజ్లింగ్ జట్టు ఎంపికలు జరుగుతాయని ప్రెసిడెంట్ ఎన్.సురేష్ అన్నారు. వారు మాట్లా డుతూ జిల్లా పరిధిలో ఉన్న రెజ్లింగ్ క్రీడాకారులు ఈ ఎంపికల్లో పాల్గొనవచ్చన్నారు. అదేవిధంగా క్రీడాకారుల వయసు 2005 జన్మించిన వారు మాత్రమే ఉండాల ని 2006, 2007లో జన్మించిన వారు తప్పనిసరిగా మెడికల్ సర్టిఫికెట్ తీసుకొని రావాలన్నారు. పురుషుల ఫ్రీ స్టైల్ విభాగంలో 57, 61, 65, 70, 74, 79, 86, 92 పురుషుల గ్రీకో రోమన్ విభాగంలో 55, 60, 63, 67, 72, 77, 82, 87 మహిళల ఫ్రీ స్టైల్ విభాగంలో 50, 53, 55, 57, 59, 62, 65, 68లో జిల్లా జట్టు ఎంపికలు జరుగుతాయి. వివరాలకు 9000024837 సంప్రదించాలన్నారు.



# మొబైల్ డ్రైవింగ్ చేస్తే డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్

### రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి మంగళం రోడ్డులో జిల్లా రవాణా శాఖ అధికారి కొర్రపాటి మురళీమోహన్ ఆదేశాల మేరకు, సెల్ ఫోన్ వినియోగిస్తూ ద్విచక్ర వాహనాలు నడపుతున్న వారిపై కేసులు నమోదు చేసి, రవాణాశాఖ మోటార్ వాహన తనిఖీ అధి కారులు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ తనిఖీల లో 22 ద్విచక్ర వాహనాలపై కేసులు నమోదు చేశారు. చరవాణి వినియోగిస్తూ వాహనం నడుపుతున్న పదిద్విచక్ర వాహ నాలపై, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న మరో పది వాహనాలపై డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడుతున్న రెండు వాహనాలపై కేసులునమోదు చేశారు. మోటార్ వాహనాల తనిఖీ అధికారి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ మోటార్ వాహనాల సెక్షన్184 ప్రకారం మొబైల్ ఫోన్ డ్రైవింగ్ చేసేవారికి మొదటిసారిగా 1500 రెండవసారి అదేవాహనాన్ని వినియోగిస్తూ మొబైల్ డ్రైవింగ్ చేసిన పక్షంలో రూ.10వేలు వరకు అపరాధ రుసుం ఉంటుందని తెలియజేశారు. ఈ తనిఖీల్లో సహాయ మోటార్ వాహనాల తనిఖీ అధికారి స్వర్ణలత పాల్గొన్నారు.



# ఘోర రోడ్డు ప్రమాదం ఇద్దరి మృతి, ఒకరికి తీవ్ర గాయాలు

**గంగాధర నెల్లూరు, మేజర్‌న్యూస్:** గంగాధరనెల్లూరు మండలంలో విషాదం చోటుచేసు కుంది. ఆర్టీసీబస్సు బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందగా మరో వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలు స్తుంది. స్థానికుల వివరాల మేరకు బైక్‌పై ముగ్గురు వ్యక్తులు గంగాధర నెల్లూరు నుంచి ఎట్టేరికి వెళుతుం డగా మోత రాంగనపల్లె వద్ద ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహ నం ఢీకొన్నాయి. బైక్‌పై వస్తున్న ఇద్దరు వ్యక్తులు అక్కడి కక్కడే మరణించారు. మరో వ్యక్తి తీవ్ర గాయాలతో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అతని పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు తెలిపారు. చనిపోయిన వ్యక్తులు అరుణాచలం(63) అతను కోటా గరం గ్రామానికి చెందిన వ్యక్తి, మరో వ్యక్తి కుమార్(52) ఈఆర్ కండ్రిగ గ్రామానికి చెందిన వ్యక్తి వ్యక్తిగా గుర్తించారు. చనిపోయిన వ్యక్తులను చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దేసయ్య(55) తీవ్ర గాయాలయ్యాయి. ఆసుపత్రికి తరలించారు. సీఐ శ్రీనివాసతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# డిగ్రీ ఫలితాలు విడుదల

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీ ఆర్ట్స్ కళాశాల అటానమస్ హెూదాలు డిగ్రీ ద్వితీయ సంవత్సరం మూడవ సెమిస్టర్ ఫలితాలను శనివారం విడుదల చేశారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్ వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 3వ తేదీ నుంచి 12వ తేదీ వరకు జరిగిన మూడవ సెమిస్టర్ ఫలితాలను పదిరోజల వ్యవధిలోనే అటానమస్ హెూదాలో ఎస్వీ ఆర్ట్స్ కళాశాల విడుదల చేయడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థుల సంక్షేమమే లక్ష్యంగా అటానమస్ హెూదాలో కళాశాల పనిచేస్తోందని వెల్లడించారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై.మల్లికార్జునరావు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నేషన్ చలపతి, కే.కామేశ్వర్రావు, పరీక్షల విభాగం సిబ్బందిని ఆయన అభినందించారు.



# స్టాఫ్ గేమ్స్‌లో ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుల ప్రతిభ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన ఇంటర్ కాలేజట్ స్టాఫ్ గేమ్స్ టోర్నమెంట్లో టెన్నిస్, షటిల్ విభాగాలల్లో ఎస్వీ ఆర్ట్స్‌కళాశాల అధ్యాపకులు ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారు. ప్రతిభ చూపి విజేతలైన అధ్యాపకులను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వేణుగోపాల్ రెడ్డి కళాశాలల్లో శనివారం ప్రత్యేకంగా అభినందించారు. టేబుల్ టెన్నిస్ విన్నర్స్‌గా ఎకనామిక్స్ హెచ్డీ డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్‌రాజు నిలవగా, షటిల్‌బ్యాట్మెంటన్ డబుల్స్ విన్నర్స్‌గా పీడీ డాక్టర్ ఎస్.ముస్తాక్ అహ్మద్, కెమెస్ట్రీ అధ్యాపకులు ప్రభాకర్ గెలుపొందారు. త్రోబాల్ విన్నర్స్‌గా, బాల్‌బ్యాట్మెంటన్ రన్నర్స్‌గా డాక్టర్ ఎం.వాణి జట్టు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై.మల్లికార్జునరావు అధ్యాపకులు మధుసూదన్ రావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



# శ్రీకోదండ రామస్వామి దేవస్థానం అభివృద్ధికి సమష్టిగా కృషి చేయండి





**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** పురాతనమైన, ఎంతో విశిష్టమైన శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం అభివృద్ధికి కమిటీ సభ్యులు చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ పిలుపునిచ్చారు. చిత్తూరు చర్చి వీధిలోని శ్రీ కోదండ రామస్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధి కమిటీ ప్రమాణ స్వీకార మహెూత్సవం శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ హాజరయ్యారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా సి.మధు నాయుడు, మరో 9 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మీమీద నమ్మకంతో పదవులు అప్పగించారని, దేవస్థానానికి, కూటమి పార్టీలకు మంచి పేరు తీసుకొస్తూ, హిందూ ధర్మ పవిత్రతను కాపాడాలన్నారు. సందర్భంగా కమిటీ సభ్యులు ఎమ్మెల్యే వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేయర్ ఎస్ అముద, చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్, కూటమి పార్టీల నాయకులు వెంకటేష్ యాదవ్, అట్లూరి శ్రీనివాసులు, ఆరణి కవిత, తెదేపా నగర, మహిళ విభాగం నాయకులు, క్లస్టర్, డివిజన్ ఇన్చార్జులు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, వీహెచ్పీ నాయకులు పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు, లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించాలి

(మొదటిపేజీ తరువాయి)

శనివారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లాలో కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై శాఖల వారిగా అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షిస్తూ పార్లమెంట్ సభ్యులు దిశా చైర్మన్, జిల్లా కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. పార్లమెంట్ సభ్యులు దిశా చైర్మన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రధాన మంత్రి గ్రామ ఆదర్శ యోజన, ఎంజిఎన్ఆర్ఈజిఎస్, పిఎం కుసుం, పిఎం సూర్య ఘర్ తదితర పథకాలను అర్హులైన లబ్దిదారులకు అందించాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల ముంథా తుఫాన్ నేపథ్యంలో కె.వి.బి.పురం మండలంలో రాయలచెరువు గండి పడడం వల్ల కలత్తూరు గ్రామములో తీవ్రంగా నష్టపోయిన గ్రామస్తులకు ఆర్థికంగా అన్ని విధములుగా సహాయ సహకారములు అందించాలని, రైతుల పొలాల్లో ఇసుక మేటలను తొలగించుకొనుటకు, ఆవులు, గేదెలు, మేకలు, కోళ్ళు కోల్పోయిన వారికి, పంట నష్టం కలిగిన వారికి తిరిగి వ్యవసాయము చేసుకోనుటకు రైతులకు కావలసిన విత్తనములు సరఫరా చేయుటకు సంబందిత అధికారులు తగుచర్యలు తీసుకోనవాలన్నారు. రైతులకు పంట నష్టం కలిగినందున ఇన్సురెన్స్ నగదును వారికి చెల్లించేందుకు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే కేవిబి.పురం మండలం నందు జరిగిన విపత్తుకు తన ఎంపి ల్యాడ్స్ నిధుల నుండి కోటి రూపాయల నిధులను



విడుదల చేస్తున్నానన్నారు. రేణిగుంట, నాయుడుపేట హైవే నందు తరచూ ప్రమాదములు జరుగుతున్నాయని వాటి నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. పలు చోట్ల సర్వీసు రోడ్లను ఏర్పాటు చేయలని, గ్రామాలలో కనెక్టవిటీ రోడ్లులేని చోట వీటి ఏర్పాటుకు సంబందిత అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. ఎం.పి. ల్యాడ్స్ నిధుల వినియోగంలో జాప్యము జరుగుతున్నందున తిరిగి ప్రభుత్వం నుండి నిధులు కేటాయింపులో ఆలస్యం జరు గుతున్నదని కావున అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిన పూర్తి చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి అదనంగా నిధులను కోరుటకు అవకాశం ఉంటుందన్నారు. ఎస్సి, ఎస్టీలు సాగుచేసుకోనుచున్న భూములలో పట్టాలు మంజూరులో అటవీ శాఖకు సంబందించిన భూముల విషయములో సమస్యలు ఎదురవుతున్నందున రెవెన్యు అటవీ శాఖ అధికారులు సమన్వయంతో వారి యొక్క సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సమావేశానికి స్థానికంగా ఉన్న ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులను కార్యక్రమాలకు ఆహ్వానించడం ద్వారా కార్యక్రమంలో చర్చలు జరుగుతున్న అంశాలు, నిర్ణయాలు వారికి కూడా తెలిసే అవకాశం ఉంటుందని ఇలాంటి సమావేశాలలో వాటి సంబందించిన ప్రస్తావనలు తెలుపుటకు వారికి అనుకూలం ఉంటుందన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రం నుండి అమలు అవుతున్న పథకాలను సమన్వ యంతో అమలు కొరకు జిల్లాల్లో సమన్వయ అభివృద్ధి పర్యవేక్షణ కమిటీ సమావేశం మూడు నెలలకు ఒకసారి నిర్వహించుకునేలా కేంద్ర ప్రభుత్వ నిర్దేశాలు మేరకు నిర్వహించు కుంటున్నామని ప్రధాన మంత్రి ఈ అంశంపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ ఉంటారన్నారు. దిశా సమావేశానికి గైర్హాజరు అయితే చర్యలు తప్పవన్నారు. అర్హులైన పేదలకు, లబ్ధిదారులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజా సంక్షేమపథకాలను అందించాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు ఉంటాయన్నారు. తదుపరి సమావేశం ఫిబ్రవరి మాసంలో ఉంటుందన్నారు. సమావేశానికి సంబంధించిన సమాచారం సభ్యులకు ఇవ్వబడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి నిధులు అందే ప్రతిశాఖ ఈ సమావేశా నికి తప్పక హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. వారు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన ఎ.టి.ఆర్. రిపోర్ట్‌లను సమావేశానికి అందించాలన్నారు.

గత దిశ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై పంచయాతీ రాజ్, మునిసిపాలిటి, డ్వామా, గృహనిర్మాణ శాఖ, టిడ్కో, అగ్రికల్చర్ , ఇరిగేషన్, పశు సంవర్ధక శాఖ, ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ, జలవనరుల శాఖ, విద్యా శాఖ, ట్రాన్స్కో, గనుల శాఖ, సివిల్ సప్లై, పరిశ్రమలు, సంక్షేమ శాఖలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించిన నిధులను నిర్దేశించిన గడువులోగా అభివృద్ధి కార్యక్రమా లకు సంబందిత శాఖల అధికారులు నిధులను వినియో గించుకోవాలని తెలిపారు. అలాగే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందించడంలో అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలనీ సూచించారు. తదుపరి అన్ని శాఖల వారు సమన్వయముతో పనిచేసి పురోగతి సాధిం చాలని తెలిపారు. ఈ సమావేశంలో ఉమ్మడి చిత్తూరు, తిరుపతి జిల్లాల జిల్లా పరిషత్ సిఈఓ రవి కుమార్ నాయుడు, నెల్లూరు జిల్లా సిఈఓ మోహన్ కుమార్, జిల్లాలోని మునిసిపల్‌చైర్మెన్‌లు, మునిసిపల్ కమిషనర్‌లు, సోషల్ వెల్ఫేర్ డిడి విక్రం కుమార్ రెడ్డి, డిపిఓ సుశీలా దేవి, డిఆర్‌డిఏ పిడి శోభన్ బాబు, డ్వామ పిడి శ్రీనివాస రావు, డిఎం అండ్ హెచ్ఓ బాలకృష్ణ నాయక్, డిఈఓ కుమార్, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్, ల్యాండ్ అండ్ సర్వే ఎడి అరుణ్ కుమార్, ఐసిడిఎస్ పిడి వసంత బాయ్, గనుల శాఖ అధికారి బాలాజీ నాయక్, కార్మిక శాఖ అధికారి చిన్న లాలప్ప, తిరుపతి స్మార్ట్ సిటి మేనేజర్ చంద్ర మౌళి, నేషనల్ హైవే పిడి, సంబందిత జిల్లా అధికారులు, తిరుపతి మునిసిపల్ డిప్యూటి మేయర్ ఆర్‌సి.ముని కృష్ణా, ఎంపిపిలు, సంబందిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌ఎ.సాగరం జడ్పీ హైస్కూల్‌లో మాక్ అసెంబ్లీ కార్యక్రమం

## విద్యార్థులకు జీఎస్టీపై అవగాహన కార్యక్రమం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా శనివారం ఎల్ఏ సాగరం జెడ్పీ హైస్కూల్ లో మాక్ అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నవంబర్ 26సంవిధాన్ దివస్ పురస్కరించుకొని జీఎస్టీ 2.0పై విద్యార్థులు అసెంబ్లీ తరహాలో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్, బిల్డ్ స్ట్రాంగ్ ఇండియా అంటూ ఒకే దేశం - ఒకే పన్ను -ఒకే మార్కెట్ విషయాలను ప్రస్తావిస్తూ జీఎస్టీ 2.0 వల్ల పేద, మధ్యతరగతి కుటుంబాలు, రైతులకు కలిగే లాభాలను వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె మీనాకుమారి మాట్లాడుతూ రాజ్యాంగ దినోత్సవ వేడుకల్లో భాగంగా ఇలాంటి చర్చలు విద్యార్థుల్లో సామాజిక అవగాహన పెంపొందిస్తాయని తెలిపారు.







ఉపాధ్యాయులు సుబ్రహ్మణ్యం, జి.సుబ్రహ్మణ్యం, జి.ఆనంద్, కోడిపిల్ల చెంచుకుమార్, సుభాష్ చంద్ర, అమృతవల్లి శ్రావణి, కందనూరు రాఘవేంద్ర, సుధాకరయ్య పాల్గొన్నారు.

# తెలుగువారి గుండెల్లో నిలిచే ఏకైక నాయకుడు ఎన్టీఆర్



**కుప్పం, మేజర్‌న్యూస్:** ఐదేళ్ల వైకాపా పాలనలో రాష్ట్రం పాతికేళ్ళు అభివృద్ధిలో వెనక్కి వెళ్లిందని సిఎం చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరీ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గ నాలుగురోజుల పర్యటనలో భాగంగా నాలుగవ రోజు కుప్పం మండల పరిధిలోని కనకనాంచమ్మ దేవాలయానికి వెళ్లి అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం సమీపంలోని పాలారునది చెక్ డ్యామ్‌లో సరదాగా బోటు ప్రయాణం చేశారు. నాయనూరు గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహాన్ని నారా భువనేశ్వరి ఆవిష్క రించారు. తెలుగు జాతి ఉన్నంత వరకూ తెలుగువారి గుండెల్లో నిలిచే ఏకైక నాయకుడు ఎన్టీఆర్ అని భువనేశ్వరి అన్నారు. కుప్పం మండలం పరిధిలోని నాయనూరు, దాసేగానూరు గ్రామాల్లో మహిళ లతో ముఖాముఖి కార్యక్రమంలో భువనమ్మ పాల్గొన్నారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా నారాభువనేశ్వరి శాంతిపురం లోని తన నివాసంలో శనివారం ప్రజల నుంచి వినతులు స్వీకరించా రు. తమ సమస్యలను చెప్పుకునేందుకు ప్రజలు పెద్దసంఖ్యలో తరలిరాగా వారిని ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను తెలుసుకున్నారు.

**భువనేశ్వరిని కలిసిన యువగళం టీంసభ్యులు....** లండన్‌లో ప్రతిష్టా త్మకమైన డిస్టింగ్విష్ ఫెలోషిప్-2025, గోల్డెన్ పీకాక్ అవార్డులు అందుకున్న నారా భువనేశ్వరిని యువగళం టీంసభ్యులు కలిసి అభి నందనలు తెలిపారు. అవార్డును అందుకోవడం తమకెంతో ఆనందం గా ఉందని భువనేశ్వరి చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు.

**కుప్పానికి పరిశ్రమల వెల్లువ...** కుప్పానికి ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చొరవతో పరిశ్రమలు వస్తు న్నాయని నారా భువనేశ్వరి పేర్కొన్నారు. ఇప్పటికే రూ.2,203 కోట్ల పెట్టుబడులతో 7పరిశ్రమలు కుప్పానికి వచ్చాయన్నారు. తాజాగా మంత్రి నారా లోకేష్ త్వరలో 'లిథియం బ్యాటరీ 'పరిశ్రమ సైతం కుప్పానికి వస్తుందన్నారు. అలాగే 12వందల కోట్లతో ఆడిదాస్ సంస్థ, 3 వేల కోట్లతో అత కంపెనీలు త్వరలో కుప్పం వస్తున్నాయని నారా భువనేశ్వరి పేర్కొన్నారు.

**'ఛాయ్ రాస్తా' అవుట్లెట్స్ ప్రారంభం...** కుప్పంలో 'ఛాయ్ రాస్తా' షాపును శనివారం ప్రారంభించడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని నారా భువనేశ్వరి అన్నారు. స్వయం ఉపాధి ద్వారా మహిళలు తమ కాళ్లపై తాము నిలబడేందుకు ఇలాంటి వ్యాపారాలు మంచి అవకా శాలుగా మారుతాయన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 200 'ఛాయ్ రాస్తా' అవుట్లెట్స్ ఏర్పాటుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నట్టు ఆ సంస్థ స్థాపకులు మైఖేల్‌రాజ్ తెలిపారు. మొట్టమొదటిది కుప్పంలో ఏర్పాటు చేస్తున్నామని, నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు అవుట్లెట్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఫ్రెష్ మిల్క్, టీ, కాఫీ, డిజిటల్ బిల్లింగ్ రాష్ట్ర వ్యాప్తంగా ఒకే విధంగా రుచి ఉంటుందన్నారు. ప్రతి నెల రూ.40వేలు ఆదాయం చేస్తుందన్నారు.

# ఎస్వీయూ అభివృద్ధికి కృషి చేయాలి : టిఎన్ఎస్ఎఫ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఎస్వీయూను అన్ని విధాలుగా అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆర్కే నాయుడు కోరారు. ఇటీవల నూతనంగా బాధ్యత లు చేపట్టిన ఎస్వీయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ తాత నర్సింగరావు, రిజిస్టర్ భూపతినాయుడు, నూతన రెక్టర్ సిహెచ్.అప్పారావు లను టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వ ర్యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి విసి, రిజిస్టర్, రెక్టర్‌లను ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఆర్‌కె.నాయుడు మాట్లాడుతూ వర్సిటీ అభివృద్ధికి కృషి చేయాలని, విద్యా వ్యవస్థ బలోపేతానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అధికారులు విశ్వవిద్యాలయాన్ని అన్ని విధాలుగా భ్రష్టు పట్టించారని వాపోయారు. అయితే విద్యార్థి సంఘాల అనేక పోరాటాలతో విశ్వవిద్యాలయాన్ని మాస్టర్ ప్లాన్ లాంటి రోడ్లను అడ్డుకొని విశ్వవిద్యాలయాన్ని కాలుష్య బారిన పడకుండా అడ్డుకున్నా మని చెప్పారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉన్నత విద్యలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తున్నారని కొనియాడారు. తమ వంతుగా సహకారం అందించాలని, బిజీ స్పాట్ అడ్మిషన్లు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన విసి విశ్వవిద్యాలయం అభివృద్ధికి తమవంతు సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు భీష్మ, బషీర్, ప్రకాష్, పెద్దయ్య, రఘు, రాజు, హరికృష్ణ, చక్రి, వంశి, వంశీకృష్ణ, రమేష్, సోమేశ్ పాల్గొన్నారు.





## టాస్క్ ఫోర్స్ అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన కులశేఖర్



**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ (ఆర్ఎస్ఏఎస్టీఎఫ్) అదనపు ఎస్పీగా జె. కులశేఖర్ శనివారం బాధ్యత లు స్వీకరించారు. గతంలో ఆయన తిరుపతి ఎఎస్పీ (శాంతి భద్రతలు) గా పని చేశారు. ఆయనను టాస్క్ ఫోర్స్ కు అటాచ్ చేయడంతో శనివారం బాధ్యతలు స్వీకరించారు. తరువాత ఆయన టాస్క్ ఫోర్స్ హెడ్, తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బారాయుడు ని మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి. శ్రీనివాస్‌తో సమావేశమయ్యారు. ఎఎస్పీ కి టాస్క్ ఫోర్స్ పనితీరు గురించి వివరించారు.

## స్వచ్ఛ గ్రామం - ఆరోగ్యకరం : ఎంపీడీవో బాలాజీ



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** స్వచ్ఛమైనగ్రామంలోనే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యమవుతుందని ఎంపీడీవో బాలాజీ అన్నారు. మండలంలోని రాయలపేటలో పర్యావరణాన్ని పరిరక్షించడం, పచ్చదనాన్ని పెంపొందించడంపై మండలంలోని గ్రీన్ అంబాసిడర్లకు, ఎంఆర్పీ, సీఆర్పీలకు, పంచాయతీ కార్యదర్శులతో ఫీల్డ్ లెవెల్ శిక్షణా శిబిరము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సదర్భంగా బాలాజీ మాట్లాడుతూ గ్రామాల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న గ్రీన్ అంబాసిడర్లు, (గ్రీన్ గార్డ్స్, మండల రిసోర్స్ పర్సన్స్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ అందరికీ అభినందనలు. తెలిపారు. గ్రీన్ అంబాసిడర్లు, గ్రీన్ గార్డ్స్, ఎంఆర్పీలు, సీఆర్పీలు గ్రామాల భవిష్యత్తుకు మార్గదర్శకులని, స్వచ్ఛ భారత్ త్ యొక్క లక్ష్యాన్ని సాధించడంలో వీరి పాత్ర అత్యంత కీలకమైనదని చెప్పారు. శిక్షణ తీసుకోవడం మాత్రమే కాకుండా నేర్చుకున్న ప్రతి విషయాన్ని క్షేత్ర స్థాయిలో ఆచరణలో పెట్టడమే ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి గ్రామాలను సుస్థిర అభివృద్ధికి ఆదర్శంగా నిలపాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శారదాదేవి, పంచాయతీ కార్యదర్శి రెడ్డిశేఖర్, శశిరేఖ, సర్పంచ్ అరుణ, ఎంఏఓ సుధాకర్, శిక్షకులు జయశ్రీ, రామానుజులు, ఇతర పంచాయతీ కార్యదర్శులు, స్వచ్ఛత కార్యక్రమాల సిబ్బంది, స్థానిక నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్‌సిసి డే కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత డిఎస్‌పి




**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని ప్రభుత్వ సుభారాం డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన ఎన్‌సిసి డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశ్రాంతి డిఎస్పి సుకుమార్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత 1948లో అప్పటి భారత రక్షణ శాఖామంత్రి శ్రీ సర్దార్ వల్లభాయ్ పటేల్ భారత సైన్యానికి తోడుగా ఉండాలని ఎన్ సి సి స్థాపించారని, ఎన్ సి సి లో దేశభక్తి ,క్రమశిక్షణ, దృఢ నిశ్చయం, సహాయ గుణం నైతిక విలువల గురించి నేర్పిస్తారని ప్రతి ఒక్కరు మంచి ఎన్ సి సి క్యాడెక్స్ గా మంచి భారత పౌరులుగా తయారవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు టౌన్ ఎస్ఐ హరి ప్రసాద్ వైస్ ప్రిన్సిపాల్ రాజశేఖర్, ఎన్ సి సి ఆఫీసర్ సోమరాజు లెక్చరర్లు శ్రీనివాసులు అనిల్ కుమార్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పాడి రైతులకు శ్రీజ డైరీ ఉచిత మెడికల్ కిట్లు పంపిణీ



**యర్రావారిపాలెం, మేజర్ న్యూస్:** పాడి రైతులకు శ్రీజ డైరీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ కిట్లను పంపిణీ చేసినట్లు పీఐపీ అధికారి కేశవ తెలిపారు. శనివారం కోటకాడ పల్లి పంచాయతీ, తడికిల చేను పల్లి లో శ్రీజ డైరీ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తి దారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శ్రీజ డైరీ యాజమాన్యం మెడికల్ కిట్లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. వాటిని ఏ విధంగా వినియోగించాలి అని పాడి రైతులకు అర్థమయ్యే విధంగా వివరించారు. అలాగే సూపర్వైజర్ నాగరాజు మాట్లాడుతూ శ్రీజ డైరీ నాణ్యమైన పాలు ప్రజలకు అందజేస్తుందన్నారు. పాడి రైతులకు ఇతర డైరీ ల కంటే అధిక ధర చెల్లిస్తున్నామని తెలిపారు. అంతే కాకుండా పాల ఉత్పత్తి దారులకు వైద్య సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పాడి రైతుల శ్రేయస్సు కోసం ప్రతి ఏటా బోనస్, ఇతర గిఫ్ట్ లు అందిస్తున్నామని తెలిపారు. అనంతరం పాల ఉత్పత్తిదారుల అవగాహన కార్యక్రమానికి హాజరైన రైతులు అందరికి స్వీట్ బాక్స్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ యాదగిరి, పాలమిత్ర చిన్నప రెడ్డి, పాడి రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## కంగుంది అటవీ ప్రాంతంలో చేరిన జంట ఏనుగులు.

**కుప్పం, మేజర్‌న్యూస్:** రామకుప్పం మండలం, ననియాల అటవి ప్రాంతంలో పంటలను ధ్వంసం చేసిన జంట ఏనుగులు తమ దారిని మళ్లించాయి.. ననియాల అటవి ప్రాంతం నుంచి పక్కనే ఉన్న కంగుంది రిజర్వు ఫారెస్టు లోని రాములగుట్ట వద్ద ఉన్న అటవీ ప్రాంతంలో ఉన్నట్టు కుప్పం ఎఫ్ ఆర్ ఓ జయశంకర్ తెలిపారు.రాత్రి పూట ప్రజలు, రైతులు ఎవరూ బయటకు రావద్దని సూచించారు. ఏనుగులు దారి మళ్లింపుకు సిబ్బందితో చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు.



# వి.కోటలో వైకాపాను టీడీపీలోకి భారీగా వలసలు

– టీడీపీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి

– టిడిపి పాలనలోనే ముస్లిం మైనార్టీల సంక్షేమమన్న ఎమ్మెల్యే

**వి.కోట, మేజర్‌న్యూస్:** వి.కోటలో వైకాపాను వీడి పలువురు మైనారిటీ ప్రజా ప్రతినిధులు, ముఖ్యనేతలు పలమనేరు శాసన సభ్యులు అమర నాథరెడ్డి సమక్షంలో శనివారం టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా సుమారు వందమంది దాకా వైకాపాను వీడి టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వంలోనే ముస్లిం మైనార్టీల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తోందన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే ముస్లిం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందన్నారు. రాష్ట్రంలో మొట్ట మొదటి షాదీ మహల్ నిర్మాణం తన తండ్రి రామకృష్ణారెడ్డి ఎంపీగా ఉన్న సమయంలోనే జరిగిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా మైనార్టీల సౌకర్యం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు షాదీ మహళ్ల నిర్మాణాలను చేపట్టారని అన్నారు. మైనార్టీలకు విద్య,ఉపాధి అవకాశాలు మెరుగుపడినప్పుడే వారి జీవితాలు బాగుపడతాయన్న సదుద్దేశంతో విరివిగా ఉర్దూ పాఠశాలలు నెలకొల్పి మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు మంజూరు చేసి వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం దోహదపడుతోందన్నారు. అదే స్ఫూర్తితో మైనార్టీ బాలికల విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేసామన్నారు. గత వైసీపీ పాలనలో మైనారిటీల సంక్షేమాన్ని విస్మరించడం వల్ల వారి అభివృద్ధి కుంటుపడిందని ఆందోళన వ్యక్తం చేశారు. వి కోటలో షాదీ మహల్ నిర్మాణం పనుల వివరాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లామని త్వరలో పనులు వేగవంతం చేసి పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమం చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమని భావించి ఎమ్మెల్యే నాయకత్వం పై నమ్మకంతో మైనార్టీ ఇలా సంక్షేమం కోసం టీడీపీలో చేరుతున్నట్లు అక్బర్ తెలిపారు. నూతనంగా పార్టీలో చేరుతున్న మైనార్టీ లకు రాబోయే కాలంలో పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని, ప్రభుత్వ పరంగా సంక్షేమ పథకాలను విరివిగా అందిస్తామని మండల పార్టీ అధ్యక్షుడు రాంబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలమనేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజన్న తోపాటు రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ రంగనాథ్, మాజీ ఏఎంసీ చైర్మన్ రామచంద్ర నాయుడు,రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ గజేంద్ర తో, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు ఖాజా పీర్ తో పాటు స్థానిక టిడిపి నేతలు ఈశ్వర్ గౌడ్, సుబ్బన్న, చౌడప్ప, నారాయణస్వామి, రూహుల్ల ,ఇక్బాల్, ధీరజ్, శబరీష్ ,అఖిల్, గౌస్ పీర్, ఉమర్ తో పాటు పెద్ద ఎత్తున ముస్లిం మైనార్టీలు పాల్గొన్నారు.



## బహుముఖ ప్రజ్ఞాశాలి బెజవాడ గోపాల్ రెడ్డి



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** బెజవాడ గోపాల్ రెడ్డి బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఎస్వీయూ రెక్టార్ సీహెచ్ అప్పారావు కొనియాడారు. ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో శనివారం వర్సిటీలో సెనేట్ హాల్ వేదికగా ఆచార్య కట్టమంచి మహాలక్ష్మమ్మ రచించిన " డాక్టర్ బెజవాడ గోపాల్ రెడ్డి సాహిత్య హృదయం" గ్రంథాన్ని ఆయన, విశ్రాంత వీసీ ఆచార్య రాళ్ళపల్లి రామమూర్తితో కలసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ బెజవాడ గోపాల్ రెడ్డి గొప్ప స్వతంత్ర సమరయోధులని, ముఖ్య మంత్రిగా, కేంద్రమంత్రిగా, గవర్నర్‌గా చక్కని పాలన అందించారని చెప్పారు. ఆయన జ్ఞానపీఠ్ అవార్డు అధ్యక్షులుగా, 11 భాషల్లో పండితులుగా తెలుగు వారంతా గర్వించదగ్గ మనీషిగా పేరు తెచ్చుకు న్నారని కొనియాడారు. సాహితీ రంగంలో ఆయన ఆలస్యంగా ప్రవేశం చారని, కానీ మంచి కవిత్వం రాశారని, రవీంద్రనాథ్ ఠాగూర్ గీతాంజ లిని అనుసరించారని తెలిపారు. ఈ సదస్సును తెలుగు శాఖ అధ్య క్షులు ఆచార్య రాజేశ్వరమ్మ, సీనియర్ ఆచార్యులు గార్లపాటి దామోదర నాయుడు నిర్వహించారు. ఈకార్యక్రమ ఆనికి డిప్యూటీ కలెక్టర్ సుబ్ర మణ్యేశ్వర రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి, లక్ష్మీ నారాయణ రెడ్డి, రఘుపతి, అధ్యాపకులు, పరిశోధకులు, కవులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్ భూతాన్ని తరిమేద్దాం

– డ్రగ్స్ రహిత నగరానికి నాంది పలుకుదాం : వక్తలు పిలుపు



**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యాలయాలలో విద్యార్థులను పట్టిపీడిస్తున్న ర్యాగింగ్ భూతాన్ని తరిమి కొట్టి డ్రగ్స్ రహిత నగరానికి నాంది పలకాలని వక్తలు పిలుపుని చ్చారు. ఎస్ఎఫ్ఐ 25వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని జిల్లా కమిటీ ఆధ్వర్యంలో చిగురువాడలోని గెట్ కళాశాలలో డ్రగ్స్ ఫ్రీ సొసైటీ, ర్యాగింగ్ ఫ్రీ క్యాంపస్ పై శనివారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తల్లి పాలు నిధి ప్రాజెక్ట్ చైర్మన్, గోవిందధామం మాజీ అధ్యక్షులు టెంకాయల దామోదరం, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు డాక్టర్ కిషోర్ ముఖ్య అతిథిలుగా పాల్గొని మాట్లాడారు. విద్యాలయాలు అనేవి సమాజంలో నెలకొన్న సామాజిక రుగ్మతలను రూపుమాపెందుకు గొప్ప ఆదర్శ సమాజాన్ని నిర్మించే వేదికగా నిలుస్తాయన్నారు. నేటి విద్యార్థులు చెడు వ్యసనాలకు అలవాటు పడుతూ పక్కదారి పట్టడం ఆందోళన కరం అని, ప్రతి విద్యార్థి చైతన్యంతో మెలగాలని వారు సూచించారు. విద్యార్థులతో అనేక సృజనత్మ మైన ఆలోచనలకు శ్రీకారం చుట్టాలన్నారు. విద్యార్థి సంఘాలే విద్యార్థులను పోరాటాలతో పాటు సమాజం హితం కోసం పాటు పడే విధంగా విద్యార్థులను ఐక్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నరేంద్ర, తేజ, కళాశాల ప్రిన్సిపల్ ప్రణీత్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్టియు మండల శాఖ కార్యవర్గ సమావేశం

**శాంతిపురం మేజర్‌న్యూస్ :** ఎస్టియు శాంతిపురం మండల శాఖ కార్యవర్గ సమావేశం స్థానిక బాలాజీ కళ్యాణ మండపం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి మోహన్ యాదవ్ పాల్గొన్నారు. అనంతరం నూతన ఎస్ టి యు ఆంధ్ర ప్రదేశ్ మండల శాఖ కార్యవర్గంను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రాధాకృష్ణ, అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా ఉమాపతి వీరభద్రులను, ఆర్థిక కార్యదర్శిగా చంద్రశేఖర్ నాయుడు ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ ప్రెసిడెంట్ గా భాస్కర్ రత్నారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా అశోక్ రవళి భాను చంద్ర మనోహార్ లను ఎన్నికయ్యారు. మహిళా కార్యదర్శిగా భార్గవాంజలి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు నాయకులు రవి వెంకట కుమార్ చంద్రమౌళి గణేష్ పురుషోత్తం ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## నారా భువనేశ్వరి దాసేగౌనూరు పంచాయతీలో పర్యటన



**కుప్పం, మేజర్ న్యూస్:** కుప్పం మండల పరిధిలోని దాసేగౌనూరు పంచాయతీ కేంద్రంలో ముఖ్యమంత్రి సతీమణి నారా భువనేశ్వరి పర్యటించారు. కుప్పం నియోజకవర్గం నాలుగు రోజుల పర్యటనలో భాగంగా 4 వ రోజు దాసేగౌనూరు పంచాయతీలో పర్యటిస్తూ నారా భువనేశ్వరి మహిళలతో ముఖాముఖిలో మాట్లాడుతూ.. పంచాయతీ పరిధిలో స్థానికంగా 427 మందికి పింఛన్లు అందుతున్నాయి. ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ ద్వారా రూ. కోటీ 70 లక్షల వ్యయంతో 96 గృహాలు నిర్మించారు. గ్రామాభివృద్ధికి, రహదారుల నిర్మాణానికి రూ.2 కోట్ల 26 లక్షల విడుదల చేశారు. అర్హులకు అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం కింద ఆర్థిక సాయం అందుతోంది. గోకుల షెడ్డుల నిర్మాణానికి ఇప్పటికే నిధులు మంజూరయ్యాయి. రాష్ట్రంలో నిరుద్యోగం ఉండకూడదని చంద్రబాబు కష్టపడుతున్నారు. విశాఖలో సీఐఐ భాగస్వామ్య సదస్సులో భారీ ఎత్తున ఎంవోయూలు కుదుర్చుకున్నారు. ఆనాడు చంద్రబాబు ఐటీ అంటే ఎంతోమంది నవ్వారు. కానీ ఆయన కృషితో హైదరాబాద్ ఎలా ఉందో చూస్తున్నాం. నారా లోకేష్ యువగళం యాత్రలో టీడీపీ కార్యకర్తలు అండగా నిలిచి ముందుకు నడిపించారు. గత ప్రభుత్వంలో ప్రజలు ఇబ్బందులు పడ్డారని, కూటమి ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారని నారా భువనేశ్వరి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి వెంకటాచలం గౌడు, సర్పంచ్ అభ్యర్థి అశోక్, శేషగిరి, రామకృష్ణ,ఎ. మురళి, అరుణ్, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు .



## నియోజకవర్గంలో అభివృద్ధికి ప్రణాళికలపై ఎమ్మెల్యే సమీక్ష



గూడూరు, మేజర్‌న్యూస్: నియోజకవర్గంలో అభివృద్ధి కోసం తీసుకోవల్సిన చర్యలపై పలు శాఖల అధికారులు సిబ్బందితో ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ సమీక్షించారు. శనివారం మధ్యాహ్నం నియోజకవర్గం విజన్ ప్లాన్ యూనిట్ కార్యాలయం నందు, వెలుగు సిబ్బంది, ఉపాధి హామీ అధికారులు, సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ పేదల అభివృద్ధి సంక్షేమం లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలని సిబ్బందికి సూచించారు. లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేదలకు సక్రమంగా అందేలా చూడాలన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో ఉపాధి హామీ ఎపిడిలు, ఎపిఓలు, సిసిలు ఎపిఎంలు మండలాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి నేత విజయ శేఖర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పాశం



కోట, మేజర్‌న్యూస్: మండలం విద్యానగర్ నందు వాకాడు మండలానికి చెందిన టీడీపీ నాయకులు సన్నారెడ్డి విజయశేఖర్ రెడ్డి సోదరి పెళ్లూరు వాణెమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్‌కుమార్ పూలమాల వేసి నివాలర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ , కోట,వాకాడు, చిట్టమూరు మండలాలకు చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. పెళ్లూరు వాణెమ్మ మృతి పట్ల సంతాపం తెలియజేశారు.

## విద్యార్థులు చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



వాకాడు.మేజర్ న్యూస్: పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు చదివేటప్పుడే ఉన్నత చదువులపై దృష్టి పెట్టాలని తాహసిల్దార్ సయ్యద్ ఇక్బాల్ అన్నారు. శనివారం వాకాడు గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఎస్ ఏ ఎల్ సి ఈ ఎఫ్ హై స్కూల్ లో దాతల సహకారంతో వల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో పిల్లలకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమమునకు మండల తహశీల్దార్ సయ్యద్ ఇక్బాల్, ఎంపీడీవో సాయిప్రసాద్, సబ్ ఇన్స్పెక్టర్ నాగబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు చిన్న వయసులోనే చదువు మీద ప్రత్యేక దృష్టి పెట్టాలన్ని ఎంపీడీవో సాయిప్రసాద్ దిశ నిర్దేశం చేశారు. ఎస్సై నాగబాబు మాట్లాడుతూ పిల్లలు విద్యుత్ తో పాటు అనేక క్రీడా రంగాల్లో కూడా ఆసక్తి చూపాలన్నారు, మహిళలు అనేక రంగాలలో పోటీపడి ప్రపంచ దేశాలలో అత్యున్నత స్థాయిలో ఉన్నారన్నారు, విద్యతోనే అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో హిమ కుమార్, ఇరుగు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## వన వేణుగోపాల స్వామికి ప్రత్యేక పూజలు



వెదురుకుప్పం, మేజర్‌న్యూస్: మండలంలోని దేవర గుడిపల్లి-ఆదారెడ్డిపల్లి సమీపంలో వెలసి ఉన్న వన వేణుగోపాలస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకం పూజలు చేశారు. భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యనిర్వహకుల్లు శివకుమార్ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అక్కడే వెలసి ఉన్న శ్రీ ఆంజనేయ స్వామిని భక్తులు దర్శించుకున్నారు. కార్యనిర్వాహకులు శివకుమార్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## పది హాల్ టికెట్ పై క్యూఆర్ కోడ్



**- పరీక్షా కేంద్రాలకు దారి తెలిసేలా విద్యాశాఖ చర్యలు**

**-ఈ ఏడాది నుంచి అమలుకు చర్యలు : డీఈఓ కేవీఎన్ కుమార్**

తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ : పదో తరగతి విద్యార్థులు ఇక పరీక్ష కేంద్రాలను సులువుగా గుర్తించి సకాలంలో చేరుకునేందుకు " క్యూఆర్ కోడ్ను జిల్లాలోని ప్రతి ప్రధాన పట్టణాలో ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కేవీఎన్ కుమార్ తెలిపారు. ఆ దిశగా విద్యాశాఖ అధికారులు కసరత్తు చేస్తున్నామని తెలియజేశారు. ఈ విధానం వల్ల పరీక్షల ముందు కేంద్రాలు ఎక్కడున్నాయో వెతుకునే ఇబ్బందులు ఉండవని, ఆలస్యం లేకుండా పరీక్ష కేంద్రాలకు చేరుకోవచ్చని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం హాల్టిక్కెట్లోనే క్యూఆర్కోడ్ అందుబాటులోకి తీసుకురానున్నామని ఇది విద్యార్థులకు తల్లిదండ్రులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. క్యూఆర్ కోడ్లో పరీక్ష కేంద్రం వివరాలతో పాటు సంబంధిత పరీక్షా కేంద్ర రూట్ మ్యాప్ ఉంటుందని తెలిపారు. దీంతో సకాలంలో పరీక్షా కేంద్రానికి విద్యార్థులు చేరుకునే అవకాశం ఉంటుదని తెలిపారు. ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి ఈ నూతన విధానాన్ని ప్రవేశపడుతున్నామని తెలిపారు.

## నేడు సాయిబాబా జయంతి

శాంతిపురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వ ఆదేశముల మేరకు నేడు(ఆదివారం) శ్రీ సాయిబాబా జయంతి ఆదివారం ఉదయం 10.00 గం,,లకు మండల సచివాలయం, శాంతిపురం నందు శ్రీ సాయిబాబ వారి శత జయంతి సందర్భముగా పూజ కార్యక్రమం నిర్వహించబడును అని ఎంపీడీవో ఏపీఆర్ కుమార్ తెలిపారు. కావున అందరూ పంచాయతీ కార్యదర్శులు,సచివాలయ సిబ్బంది,,వివిధ శాఖల మండల అధికారులు ప్రజా ప్రతినిధులు తప్పక హాజరు కావలసినదిగా తెలిపారు.



## ఎస్‌విసిఆర్‌లో ఘనంగా ఎన్‌సిసి దినోత్సవం

పలమనేరు, మేజర్ న్యూస్: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ సి సి దినోత్సవాన్ని దేశభక్తి భావాలతో ఎన్ సి సి క్యాడెట్లు అధ్యాపకులు విద్యార్థుల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ సందీశ్వరయ్య అధ్యక్షతన వహించారు. ప్రతి సంవత్సరం ఎన్ సి సి దినోత్సవాన్ని నవంబర్ 4వ ఆదివారం నిర్వహిస్తుంది 1948 సంవత్సరం ఎన్ సి సి యూనిట్ స్థాపన సందర్భంగా దినోత్సవాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం జెండా ఆవిష్కరణతో ప్రారంభమైనది. అధికారులు కాండెట్లు ఎన్, సి సి గీతాన్ని ఆలపించారు. అనంతరం చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం వైస్ ప్రిన్సిపాల్ సందీశ్వరయ్య మాట్లాడుతూ.... ఎన్ సి సి అనేది కేవలం ఒక సంస్థ కాదు- ఇది వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే వేదిక అలాగే ఇది క్రమశిక్షణ, బాధ్యత, నాయకత్వం వంటి విలువలను యువతలో పెంపొందిస్తుందని తెలిపారు. అనంతరం ఎన్ సి సి అధికారి బాలాజీ మాట్లాడుతూ... ఈరోజు చెట్లు నాటే కార్యక్రమం చాలా గొప్పదని మన బాధ్యత దేశానికి మాత్రమే కాక ప్రకృతికి కూడా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి సి అధికారి ప్రసాద్ రెడ్డి, కళాశాల అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.






## కొలువు దీరిన ధర్మరాజ స్వామి ఆలయ పాలక మండలి

గూడూరు, మేజర్ న్యూస్: ధర్మరాజ స్వామి దేవస్థానం పాలక మండలి బాధ్యతలు చేపట్టింది. శనివారం రాత్రి నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డా.పాశం సునీల్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్‌గా వాటంబేటి శివ కుమార్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ సంప్రదాయం ప్రకారం ఎంఎల్ఏకి స్వాగత సత్కారాలు నిర్వహించారు. ప్రత్యేక నిర్వహించి తీర్థప్రసాదాలు అందచేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారులు, చదలవాడ హరిబాబు, బిజెపి నాయకులు బాలకృష్ణమనాయుడు, తెలుగుదేశం నాయకులు శీలం కిరణ్ కుమార్, పులిమి శ్రీనివాసులు, బిల్లు చెంచురామయ్య, అబ్దుల్ రహీమ్ ఇజ్రాయెల్ కుమార్, చంద్రమౌళి నాయుడు, మస్తాన్ నాయుడు, మట్టం శ్రావణి, లీలావతి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చక్రేశ్వర స్వామికి వెండి కిరీటం బహూకరణ



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ముత్యాలమ్మ గుడి వీధిలో శ్రీకాళహస్తి ఆలయానికి అనుబంధంగా కొలువై ఉన్న శ్రీ చక్రేశ్వర స్వామికి 4 లక్షలు రూపాయలు విలువగల వెండి కిరీటం శ్రీకాళహస్తి పట్టణం వై వెంకట స్వామి యాదవ్ శనివారం ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో కుటుంబ సమేతంగా స్వామివారికి అందజేశారు. ఆలయ అర్చకులు స్వామివారికి అభిషేకాలు అనంతరం చక్రేశ్వర స్వామికి అలంకరించారు. ఈ సందర్భంగా వెంకటస్వామి యాదవ్ మాట్లాడుతూ ఆలయానికి వెండి కిరీటం అందజేయటం చాలా సంతోషంగా ఉందని స్వామివారి ఆశీస్సులు అందరికీ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటస్వామి యాదవ్ కుటుంబ సభ్యులు స్వప్న, హరీష్, మన్నెంపల్లి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి రామకృష్ణకి ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ స్వాగతం



శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: శ్రీ కాళహస్తీశ్వర స్వామి దర్శనంకు విచ్చేసిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తనయుడు నందమూరి రామకృష్ణ, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్సీ టీడీ. జనార్ధన్ లకు హోటల్ ఎంజిఎం గ్రాండ్ వద్ద శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, తిరుపతి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ వర్మ , ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు లతో తిరుపతి రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ గుడ్లూరు మయూర్ పుష్పగుచ్ఛం అందించి స్వాగతాభినందనలు తెలియజేశారు. అనంతరం శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టేసాయి, బోర్డు మెంబర్లు గుర్రప్ప శెట్టి, గోపీనాథ్ స్వామివారి దర్శన అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం హోటల్ ఎంజిఎం గ్రాండ్ లో ఆతిథ్యం స్వీకరించి బస చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మార్కెట్ కమిటీ చైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, తిరుపతి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీధర్ వర్మ , ఎంజీఎం గ్రూప్ చైర్మన్ గుడ్లూరు మల్లికార్జున నాయుడు, ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## 24న జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం

పుంగనూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని బాలాజీ థియేటర్ పక్కన జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం ఈనెల 24వ తేదీ జరుగుతుందని, తదుపరి కార్యాలయం నందు మండలాల వారిగా సమీక్ష సమావేశాలు నిర్వహించబడతాయని, ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని మండల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేయాలని జనసేన నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## స్టాఫ్ పోటీలలో సికాం ప్రతిభ



తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ : ఎస్వియూ వేదికగా గత కొన్ని రోజులుగా జరుగుతున్న అంతర్ కళాశాలల అధ్యాపకుల క్రీడా పోటీలలో సికాం అధ్యాపకులు పలు పోటీలలో పాల్గొని ప్రతిభ సాధించారు. ఇందులో భాగంగా శనివారం జరిగిన బ్యాట్మింటన్ పోటీలలో విసి తాత నర్సింగరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా విసి, రెక్టార్ గెలుపొందిన శ్రీకాంత్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సురేంద్ర నాథ్ రెడ్డి బృందానికి బహుమతులను ప్రధానం చేశారు. పిడి ఎం.శివ శంకర్ రెడ్డి, ప్రొఫెసర్ బి వి మురళీధర్, ప్రొఫెసర్ అబ్దుల్ సత్తార్ పాల్గొన్నారు.

## ఫుట్ బాల్ పోటీలకు మబ్రూ ఎంపిక



పలమనేరు, మేజర్‌న్యూస్: మదనపల్లిలో నిర్వహించిన అండర్-14 ఎస్ జి ఎఫ్ స్టేట్ మీట్ ఫుట్‌బాల్ పోటీల్లో ప్రతిభాపాటవంతో గెలుపొందిన పలమనేరు ఫుట్‌బాల్ క్లబ్‌కు చెందిన మబ్రూ హుస్సేన్ జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యాడు.ఈ సందర్భంగా పలమనేరు ఫుట్‌బాల్ క్లబ్ ప్రెసిడెంట్ సి.ఎస్. నవీన్ కుమార్, ఎస్ వి సి ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ / కోచ్‌గా సేవలందిస్తున్న జి.వి. విక్రమ్ రాజ్,మబ్రూ హుస్సేన్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.మబ్రూ హుస్సేన్ రాబోయే జాతీయ స్థాయి పోటీల్లో మరింత ప్రతిభ కనబరచాలని వారు ఆకాంక్షించారు.

## విలేజ్ క్లినిక్ల ద్వారా గర్భిణులకు ప్రత్యేక పర్యవేక్షణ



గుడిపాల, మేజర్‌న్యూస్: మండలంలోని చామంతి పురం గ్రామంలో గ్రామ వైద్య సేవల డాక్టర్ రశ్మిత ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ మునుపటి రోజులలో గర్భిణీలు పరీక్షలకు పట్టణాలకు వెళ్లేవాళ్లు కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత డాక్టర్ల బృందంతో తమ తమ గ్రామాలకు వచ్చి పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. చిన్న జ్వరాల నుంచి బీపీ షుగర్ వంటి గ్రామాలలోని డాక్టర్ల బృందం చేత పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోగుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నదని, దృష్టిలో ఉంచుకొని ఉంచుకొని టీకాలు సకాలంలో వేయించాలని ఆమె తెలిపారు. గర్భిణీలకు హిమోగ్లోబిన్ బిపి,బేబి,క్రోత్ టీకాలు ఇవన్నీ ఒక చోటే వేస్తున్నామని తెలిపారు.ల్యాబ్ టెక్నీషియన్ చిన్నపాటి రక్తపరీక్షలు అక్కడక్కడే పరీక్షలు నిర్వహించి ఫలితాలను ఎప్పటికప్పుడు తెలియపరుస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రశ్మిత, ఏఎన్ఎం శశికళ, దేవకృతి, ఆశా వర్కర్ రాధా,,104 సిబ్బంది ప్రవీణ్ పాల్గొన్నారు.

# సర్వభూపాల వాహనంపై దర్బార్ కృష్ణుడి అలంకారంలో సిరులతల్లి





**తిరుపతిబ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుచానూరు పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం ఉదయం అమ్మవారు సర్వభూపాల వాహనంపై దర్బార్ కృష్ణుడి అలంకారంలో విహరిస్తూ భక్తులకు కనువిందు చేశారు. మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాలు, చెక్క భజనల నడుమ అమ్మవారు ఆలయ నాలుగుమాడ వీధుల్లో భక్తులను కటాక్షించారు. ఉదయం 8 నుండి 10 గంటల వరకు వాహనసేవ సాగింది. అడుగడుగునా భక్తులు నారికేళం, కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీవారి హృదయపీఠంపై నిలిచి లోకాన్ని కటాక్షిస్తున్న కరుణాంతరంగ అలమేలుమంగ. సర్వభూపాలురు వాహనస్థానీయులై అమ్మవారిని సేవించి తరిస్తున్నారు. తూర్పు దిక్కుకు ఇంద్రుడు, ఆగ్నేయానికి అగ్ని, దక్షిణానికి యముడు, నైరుతికి నిర్భతి, పశ్చిమానికి వరుణుడు, వాయువ్యానికి వాయువు, ఉత్తరానికి కుబేరుడు, ఈశాన్యానికి పరమేశ్వరుడు అష్టదిక్పాలకులుగా ఉన్నారు. వీరంతా నేడు జగదేకవీరుడైన శ్రీవారి అర్ధాంగిని సేవించి తరిస్తున్నారు.





**ఆకట్టుకున్న కోలాటాల ప్రదర్శనలు...** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం సర్వభూపాల వాహనసేవలో చండ మేళం, కంసాలే, బిహు, కంజీరా నృత్యాలు, కోలాటాల ప్రదర్శనలు భక్తులను మంత్రముగ్ధులను చేశాయి. టిటిడి హిందూ ధార్మిక ప్రాజెక్టుల ఆధ్వర్యంలో 16 కళాబృందాలు 300 మంది కళాకారులు ప్రదర్శనలు ఇచ్చారు.

**చండమేళం...** కర్ణాటక తిరుచూరుకు చెందిన నాన మిత్ర చండీ మేళం బృందంలో మొత్తం 12 మంది కళాకారులు ఉన్నారు. వీరు డ్రమ్స్, తాళాలు లయబద్ధంగా వాయిస్తూ అందుకు అనుగుణంగా అడుగులు వేస్తూ నృత్యం చేశారు. అదేవిధంగా రాజమండ్రికి చెందిన కుమారి రాణి బృందంలోని 30 మంది యువతులు కేరళ డ్రమ్స్‌తో భక్తులను అలరించారు. మహారాష్ట్రకు చెందిన లక్ష్మీ నారాయణ బృందంకు చెందిన 24 మంది కళాకారులు, జ్యోత్రం చంగ్బలే బృందంలోని 25 మంది కళాకారుల లెస్యూమ్ నృత్యం, సేలంకు గోవిందరాజు బృందంకు చెందిన 15 మంది కళాకారుల కంసాలే నృత్యాలు, కోలాటాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

## స్వర్ణ రథంపై శ్రీ మహాలక్ష్మి

బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం సాయంత్రం 4.20 నుండి 5.20 గంటల వరకు శ్రీపద్మావతి అమ్మవారు స్వర్ణ రథంపై నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహిస్తారు.



# గరుడ వాహనంపై శ్రీ పద్మావతి అమ్మవారి కటాక్షం

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం రాత్రి అమ్మవారు శ్రీవారి బంగారు పాదాలు ధరించి గరుడ వాహనంపై భక్తులకు దర్శన మిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా, మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ ఆలయ నాలుగు మాడ వీధుల్లో రాత్రి 7గంటలకు అమ్మవారి గరుడవాహన సేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు. గరుడసేవ రోజున అమ్మవారికి శ్రీవారి స్వర్ణ పాదాలు అలంకరించడం ఆనవాయితీగా వస్తోంది. గరుడసేవ రోజున తిరుమలలో స్వామివారు తనకు అత్యంత ప్రీతి పాత్రమైన గరుత్మంతునిపై విహరిస్తారు. తిరుచానూరులో అమ్మవారికి గరుడ సేవ జరుగుతున్నపుడు శ్రీవారు తన గుర్తుగా అమ్మవారికి తన బంగారు పాదాలను పంపుతున్నారు. గరుడుడు నిత్యసూరులలో అగ్రేసరుడు. గరుడుని రెండు రెక్కలు జ్ఞాన వైరాగ్యాలకు చిహ్నాలుగా పురాణాలు చెబుతున్నాయి. శ్రీవారు, అమ్మవారిని గరుడాళ్వార్లు దాసుడిగా, చాందినీగా, ఆసనంగా, వాహనంగా సేవిస్తున్నారు. గరుడపచ్చను వక్షస్థలంలో అలంకారంగా ధరించే శ్రీవారు, పద్మావతీ సమేతంగా నిజసుఖాన్ని ప్రసాదిస్తారని పురాణాలు తెలియజేస్తున్నాయి. జ్ఞానవైరాగ్యాల్ని ప్రసాదించే గరుడ వాహన సేవలో అలమేలుమంగమ్మను దర్శించి సేవించినవారికి మోక్షం లభిస్తుందని భక్తుల విశ్వాసం. వాహనసేవలో తిరుమల పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఈఓ అనిల్ కుమార్ సింఘాల్, బోర్డు సభ్యులు సుచిత్ర ఎల్లా,పనబాక లక్ష్మి, సాంబశివరావు, జానకి దేవి, జేఈఓ వి.వీర బ్రహ్మం, సివిఎస్ఓ కే.వి. మురళీకృష్ణ, ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఆలయ అర్చకులు బాబు స్వామి, శ్రీనివాసచార్యులు, అర్చకులు, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.





















ఎన్.లక్ష్మీనారాయణ, రీజనల్ మేనేజర్, ఫోన్ నెం... 63011 07116, కె. సురేష్ బాబు, బ్రాంచ్ మేనేజర్, ఫోన్ నెం... 93463 18232




## శ్రీకాళహస్తి ప్రభుత్వ బీసీ హాస్టల్ విద్యార్థులకు సానిటరీ సామగ్రి పంపిణీ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** మన సంస్కృతి సేవా ట్రస్ట్ సంస్థ వ్యవస్థాపకులు కాయం హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం బీసీ హాస్టల్ లో 250 విద్యార్థినులకు సానిటరీ ప్యాడ్స్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాయం హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ తమ సంస్థ ఏర్పాటు చేసి నాలుగు సంవత్సరాలు కాలంలో అనేక సేవా కార్యక్రమాలు శ్రీ సిటీ సహకారంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో పలు ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు రెండు నెలలుకు సరిపడా సానిటరీ ప్యాడ్స్ పని పంపిణీ చేస్తూ తమ స్వచ్ఛంద సంస్థ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని సందర్భంగా తెలియజేశారు. విద్యార్థినులు తమ వ్యక్తిగత ఆరోగ్యంపై అవగాహన కల్పించారు, ప్రతి విద్యార్థిని పరిశుభ్రంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకొని, ప్రతి విద్యార్థిని ఆరోగ్యంగాఉండి , మంచి వాతావరణంలో విద్యాభ్యాసం చేసే జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని కోరారు. వారు అధిరోహించిన ఉన్నత శిఖరాలతో తల్లితండ్రులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని సందర్భంగా తెలియజేశారు. ప్రతి విద్యార్థిని సమాజం పట్ల బాధ్యతగా ఉండాలని ప్రతి ఒక్కరు సమాజంలో సేవతత్వం కలిగి ఉండాలని మానవసేవే మాధవసేవ అని రీతిలో సేవా తత్వాన్ని ఈ విద్యార్థిని దశనుంచే ఇముడింప చేసుకొని సమాజసేవ చేయాలని ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్.. ఎన్. విజయకుమారి శ్రీకాళహస్తి డివిజన్ బీసీ హాస్టల్ బిసి వెల్ఫేర్ అధికారి కె.మునీంద్రయ్య,, తొట్టంబేడు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ లహరిని తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లను వెంటనే ఉపసంహరించుకోవాలి




**గూడూరు, మేజర్‌న్యూస్:** కేంద్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిన లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. శనివారం ఉదయం పట్టణంలోని గడియార స్థంభం వద్ద కోడ్‌లను ఉపసంహరించుకోవాలని సి.ఐ.టి.యు నాయకులు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ ప్రయోజనాల కోసం నాలుగు లేబర్ కోడలు తీసుకురావడం దారుణమని, పెట్టుబడిదారులకు కార్పొరేట్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం కొమ్ము కాస్తూ ఉందని, కార్మికుల పని విధానాన్ని పెంచడం, కార్మిక సంక్షేమాలకి నీరుగారుస్తూ, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నారని విమర్శించారు. ఈ లేబర్ కోడ్లను కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తూ 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గూడూరు సి.ఐ.టి.యు అధ్యక్ష, కార్యదర్శులు పామంజి మణి, బి.వి రమణయ్య, గూడూరు ప్రాంతీయ కార్యదర్శి జోగి శివకుమార్, నాయకులు అడపాల ప్రసాద్, వెంకట్రావు, పి రామయ్య, వి. గోపి, కె మురళి, ఆర్ మణి, బి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాస్ వృద్ధాశ్రమంలో అన్నదానం

**కార్వేటినగరం (మేజర్ న్యూస్):** కార్వేటి నగరంలో ఉన్న రాస్ వృద్ధాశ్రమంలో పుత్తూరు వేదవ్యాస ఫౌండర్ కరస్పాండెంట్ బాల సరస్వతి పుట్టినరోజు సందర్భంగా కార్వేటినగరం రాస్ వృద్ధాశ్రమ నందు కేకు కట్ చేసి, స్వీటు, అన్నదానం, పండ్లు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు వృద్ధులు సూపర్వైజర్ ప్రకాష్ పాల్గొనడం జరిగింది.



# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం మనందరి బాధ్యత

**– వైయస్సార్ పార్టీ నేత అంజూరు తారక శ్రీనివాసులు**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, పిలుపుమేరకు శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి సూచనలతో శనివారం శ్రీకాళహస్తి పట్టణం 1 నుండి 8 వార్డులలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో వైఎస్ఆర్ సీనియర్ నాయకులు శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం మాజీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు సమావేశం నిర్వహించారు. వార్డు వైజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కమిటీలను వారితో చర్చించి ప్రతి వార్డులో 15 కమిటీలు ప్రతి కమిటీలో 9 మంది సభ్యులతో ఏర్పాటు చేసే విధంగా నాయకులకు



సూచనలు ఇవ్వడం జరిగింది. 35 వార్డులలో కూడా కమిటీ ద్వారా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం లక్ష్యంగా అందరూ పని చయాలని చెప్పి సూచించడం జరిగినది ఈ రాష్ట్రంలో అది బలమైన పార్టీ పేదలకు అండగా నిలిచే పార్టీ బడుగు బలహీనవర్గాలకు మైనార్టీలకు భరోసా ఇచ్చే పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. ప్రతి కుటుంబానికి పథకాన్నించి ప్రతి కుటుంబ సభ్యుడిగా నిలిచిన జగన్మోహన్ రెడ్డికి మనందరం బాసరగా నిలుస్తూ పార్టీని వార్డు స్థాయి నుంచి అటు మహిళా విభాగాలు గాని విద్యార్థి విభాగాలు యువత విభాగాలు మైనార్టీ విభాగాలు బూత్ కమిటీలు వాలంటరీ కమిటీలు సోషల్ మీడియా కమిటీలు వీటన్నిటినీ కూడా ఈ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని కార్యకర్తలను నాయకులను కలిసి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు చంద్రరాజు, పసల రమణయ్య, పసర సుమతి, శ్రీహరి సురేష్, పఠాన్ ఫరీద్, ముని కృష్ణారెడ్డి, పసల కిష్టయ్య, పసల సురేష్, కాయ్యూరి ఈశ్వరయ్య, కామి వెంకటేశ్వర్లు, వసంత్, కాయ్యూరి కోదండమ్, యుగంధర్ రెడ్డి, సుధాకర్, రమేష్, డాక్టర్ శివశంకర్, సి ఆర్ డి, ప్రభాకర్, నాగమ్మ, రాజా, పత్తి మణి, కొటే శరవణ, ఆవుల శ్రీనివాసులు, వల్లం గోపి, గాండ్ల ప్రకాష్, భాస్కర్ ముదిరాజ్, కమలాకర్, షేక్ అస్లాం, జయశంకర్, సుభాష్, రామచంద్రయ్య, బాల, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్సీసీ 78వ వార్షికోత్సవం

**– క్రమశిక్షణ ఎన్ సీసీ లక్ష్యం : ఎన్ సీసీ గ్రూప్ క్యాప్టెన్ ఆర్జే ఆత్రే**

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** దేశభక్తి, క్రమశిక్షణ యువతలో పెంపొందించడమే ఎన్ సీసీ ప్రధాన లక్ష్యమని తిరుపతి ఎన్ సీసీ గ్రూప్ క్యాప్టెన్ ఆర్జే ఆత్రే అన్నారు. తిరుపతి ఎన్ సీసీ నగర్ లో శనివారం 78వ ఎన్ సీసీ వార్షికోత్సవం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ జాతీయ సమైక్యత, పర్యావరణ పరిరక్షణ, క్రమశిక్షణ, దేశాభివృద్ధిలో యువత పాత్ర, దేశభక్తి ప్రధానాంశాలుగా ఎన్ సీసీ 78 ఏళ్ల క్రితం భారత దేశ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించి పూర్తి స్థాయిలో విజయవంతంగా నడుస్తోందని కొనియాడారు. విద్యార్థులు ఎన్సీసీలో చేరేందుకు దృష్టి సారించాలని, తల్లిదండ్రులు సైతం విద్యార్థులను ఎన్సీసీలో చేరేందుకు ప్రోత్సహించాలని సూచించారు. విద్యార్థి జీవితంలో అకడమిక్ విద్యతో పాటు దేశభక్తి, క్రమశిక్షణ అలవరుచుకోవాలని, దీంతో విద్యార్థి జీవితం ఉన్నత శిఖరాలను అధురోహిస్తుందని తెలిపారు. అనంతరం జాతీయ జెండాకు ఎన్సీసీ



అధికారులు, 5వ బెటాలియన్ మహిళా క్యాడెట్లు గౌరవ వందనం చేశారు.

### పెద్ద ఎత్తున రక్తదానం

స్థానిక ఎన్సీసీ నగర్ ఎన్సీసీ వార్షికోత్సవం సందర్భంగా 18 సంవత్సరాలు పైబడిన ఎన్సీసీ క్యాడెట్లు పెద్ద ఎత్తున ఎన్ సీసీ క్యాడెట్లు రక్త దానం చేశారు. సుమారు 200మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమానికి తిరుపతి ఎన్సీసీ గ్రూప్ అధికారులు విచ్చేసి రక్త దానం చేసిన ఎన్సీసీ క్యాడెట్లను అభినందించారు. అనంతరం ఎన్సీసీ నగరలో పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎన్సీసీ గ్రూప్కు చెందిన కల్నల్స్, ఎన్సీసీ అధికాధులు, పలు గ్రూప్ కు చెందిన ఎన్సీసీ క్యాడెట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వైకాపా రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా సుహేబ్

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** పవైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా పెద్దపంజాణి మండలం రాయలపేట గ్రామానికి చెందిన సుహేబ్ ను అ పార్టీ అధిష్టానం నియమించింది. ఈ నందర్భంగా సుహేబ్ మాట్లాడుతూ రాష్ట్ర వైకాపా కార్యవర్గంలో తనపై నమ్మకం ఉంచి చోటు ఇచ్చినందుకు పార్టీకి కృతజ్ఞుడనై పని చేస్తానని పేర్కొన్నారు. తనకు ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డికి, పలమనేరు మాజీ శాసనసభ్యుడు వెంకట గౌడకు కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



## గూగుల్ తల్లి కన్నా గురువే మిన్న




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** విద్యార్థులు టెక్నాలజీ వ్యామోహంలో పడీ చెడు వ్యసనాలకు భానిసవుతున్నారని, గూగుల్ తల్లికన్నా గురువే మిన్న అని ఎస్వీయూ రిజిస్ట్రార్ భూపతి నాయుడు తెలియజేశారు. పద్మావతి మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 2025-28 విద్యా సంవత్సరానికిగాను విద్యార్థి సంఘం ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి మాట్లాడుతూ టీటీడీ కళాశాలలో సీట్లు సాధించి చదివే అవకాశం కలగడం అదృష్టమని తెలిపారు. టెక్నాలజీతో నేటి యువత పెడదారులు పట్టడం భాధించే అంశమన్నారు. సమయం ఎంతో విలువైందని, వృధా చేయకుండా సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేయాలని పిలుపు నిచ్చారు మీరు వేసే ప్రతి అడుగులోను మీ తల్లిదండ్రుల కష్టం గుర్తుకు రావాలి. మెరిట్ ప్రాతిపధికన కళాశాల ఆఫీస్ బేరర్స్‌గా ఎంపికైె విద్యార్థులను ఆయన అభినందించారు. కళాశాల విద్యార్థి సంఘం నాయకురాలుగా ఎంపికైన హేమశ్రీని అతిధులు ప్రత్యేకంగా అభినందించారు. ప్రిన్సిపల్ డాక్టర్ టి నారాయణమ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## భవన నిర్మాణ కార్మికునికి అండగా జనసేన

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని గ్రామ పంచాయతీ బండ్రేవు కాలనీ చెందిన నాగరాజు గత కొద్ది రోజులుగా షుగర్ వ్యాధితో బాధపడుతున్నాడు. పాడైపోయిన పురాతన గృహంలోనే నివాసం. నిరుపేద భవన నిర్మాణ కార్మికుడు.ఇటీవల తిరుపతి రుయా హాస్పటల్ లో ఆపరేషన్ ముగించుకుని., మంచానికే పరిమితమైన నాగరాజుని పరామర్శించి ఆరోగ్య స్థితిగతులు తెలుసుకొని మెరుగైన వైద్య సహాయం అందిస్తామని హామీ ఇచ్చి. తిరిగి యధావిధిగా భవన నిర్మాణంలో ఆరోగ్యవంతుడై వెళ్లేంతవరకు ఆదుకుంటామని తెలియజేసి చిత్తూరు చీలా పల్లి ప్రైవేటు హాస్పిటల్ కి చికిత్స ఫోన్ చేయడానికి తగిన ఆర్థిక సహాయాన్ని ఏపీ మాల వెల్ఫేర్ కోపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్, జనసేన పార్టీ జీడీ నెల్లూరు నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ యుగంధర్ పొన్న.ఈ కార్యక్రమంలో కార్వేటి నగరం మండల టౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, కార్వేటి నగరం మండల ఉపాధ్యక్షులు విజయ్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మాదాసి వెంకటేష్, మండల నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ,టౌన్ కమిటీ ఉపాధ్యక్షులు సూర్య, జనసేన పార్టీ నాయకులు అశోక్, గ్రామస్తులు పాల్గొన్నారు.





## పరిశోధనా పత్రాల పుస్తకం ఆవిష్కరణ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ఎస్వీయూ రాజనీతి, ప్రభుత్వ పాలనాశాస్త్రం విభాగం రూపొందించిన "భారత్- ఆఫ్రికా దేశాలమధ్య సంబంధాలలో సరికొత్త హద్దులు' అనే పరిశోధనా పత్రాల సంకలన పుస్తకాన్ని వీసీ తాత నర్సింగరావు ఆవిష్కరించారు. శనివారం ఎస్వీయూ శ్రీనివాస ఆడిటోరియం వేదికగా జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన అతిథులు, అధ్యాపకులతో కలసి పరిశోధనా గ్రంధాన్ని ఆవిష్కరించారు. 2019 డిసెంబర్ 27, 28వ తేదీలల్లో నిర్వహించిన "భారత్- ఆఫ్రికా దేశాలమధ్య సంబంధాలలో సరికొత్త హద్దులు' అంతర్జాతీయ సెమినార్ నందు సమర్పించిన పరిశోధనా పత్రాలలో ఎంపిక చేసిన సరికొత్త ఆవిష్కరణలను పుస్తకరూపంలో రూపొందించినట్లు పుస్తక సంపాదకులు ఆచార్య బీవీ మురళీధర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఉప సంపాదకులు డాక్టర్ ఐఎస్ కిశోర్, డాక్టర్ ఐ సుబ్రమణ్యం, డాక్టర్ నాగరత్నం రెడ్డి, డాక్టర్ కన్నన్, స్టూడెంట్ వెల్ఫేర్ కల్చరల్ అఫైర్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ పత్తిపాటి వివేక్, డాక్టర్ కళ్యాణ్ కుమార్ పాల్గొన్నారు.

## కళత్తూరు వరద బాధితులకు బట్టలు పంపిణీ

**- శ్రీకాళహస్తి రెడ్డి వేల్ఫర్ యూనియన్**



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి రెడ్డి వేల్ఫర్ యూనియన్ ఆధ్వర్యంలో సత్య వేడు నియోజకవర్గం కేవీబి పురం మండలం రాయలు చెరువు వరద బాధితులు కళత్తూరు, పాతపాలెం ప్రజలకు బట్టలు పంపిణీ చేయడం జరిగింది. సందర్భంగా రెడ్డి వేల్ఫర్ యూనియన్ వారు మాట్లాడుతూ అకాల వర్షానికి కేవీబీ పురం మండలం కళత్తూరు రాయలుచెరువు తెగి అనేక మంది ప్రజలు కట్టు బట్టలు లేకుండా పోవడం జరిగింది. మా రెడ్డి వేల్ఫర్ యూనియన్ తరపున 600 చీరలు సంబంధిత ప్రాంతంలో మహిళలకు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి వేల్ఫర్ యూనియన్ ప్రెసిడెంట్ చెంచు రెడ్డి, సెక్రటరీ సునీల్ కుమార్ రెడ్డి, ట్రెజరర్ డి మునిరెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఐ మహేంద్ర నాథ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రాజారెడ్డి, ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## ఏఎంఆర్‌పై అవగాహన వారోత్సవాలు

**పుంగనూరు, మేజర్ న్యూస్:** డాక్టర్ సలహా లేకుండా మెడికల్ షాపుల కు వెళ్లి యాంటీబయాటిక్స్ తీసుకోరాదని ,ఈనెల 18వ తేదీ నుండి 24వ తేదీ వరకు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నందు అవగాహన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో డాక్టర్లు మాట్లాడుతూ మాత్రలను ఎక్కడపడితే అక్కడ పార వేయరాదని ఆసుపత్రికి వచ్చిన పేషెంట్లకు సూచించారు .ఈ కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామీణ సమాజం అభివృద్ధి లక్ష్యం

**తిరుపతిఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** గ్రామీణ సమాజం అవసరాల కోసం యువత భాగస్వామ్యంతో అభి వృద్ధి లక్ష్యంగా పద్మావతి మహిళా వర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్లు ఆధ్వర్యంలో శనివారం తిరుపతి జిల్లాలోని సి.గొల్లపల్లి, సత్తారు బైలుగ్రామలలో ప్రత్యేక క్యాంపు సర్వే నిర్వహించారు. ఈ సర్వే లక్ష్యం గ్రామీణ సమాజ అవసరాలను అర్థం చేసుకోవడం, యువత భాగస్వామ్యంతో స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం ఎన్ఎస్ఎస్ లక్ష్యమని డా.వి.జ్యోత్స్న కల్పన, ఆర్.దివ్య పేర్కొన్నారు. ఆరోగ్యం, పారిశుద్ధ్యం, విద్య, పర్యావరణం వంటి ప్రధాన సమస్యలను గుర్తిం చి, భవిష్యత్ ఎన్ఎస్ఎస్ ద్వారా అవగాహన కార్యక్రమాల కోసం డేటాను సేకరించామన్నారు. విద్యార్థులు, స్థానిక సమాజం మధ్య బంధాన్ని బలపరిచే ప్రధాన ఉద్దేశంతో స్వచ్ఛంద సేవకులు ఇళ్లను సందర్శించి అక్షరాస్యత, ఉపాధి, ఆరోగ్య సదుపాయాలు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై సమాచారాన్ని సేకరించారు. గ్రామాలలో పరిశుభ్రత, ఆరోగ్య సంరక్షణ, వ్యర్థాల నిర్వహణ పద్ధతులు, నీటి వనరులు వినియోగం, పచ్చదనం గురించి, గ్రామ పెద్దలు, మహిళ లను అడిగి స్థానిక సమస్యలను అర్థం చేసుకున్నారు. పర్యావరణ పరిరక్షణ పట్ల




గ్రామస్తులు సానుకూలంగా స్పందించారు. జాతీయ సేవా పథకం ప్రత్యేక క్యాంపు సర్వే విజయవంతంపై సర్పంచ్ లూబ్ వి.రవి, ఎం. భారతి, ఉప సర్పంచ్ సి.చెంగారెడ్డి లకు ప్రత్యేక కృత జ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ కృష్ణ, ఎన్ఎ స్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఐవి లలిత కుమారి, ఎస్ఓఈటి డైరె క్టర్ ప్రొఫెసర్ మల్లికార్జున, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో అంతరాలయం దర్శనం చేసుకున్న భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయండి

**– జనసేన పార్టీ నేత గరికపాటి చంద్రశేఖర్**

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం అంతరాలయం దర్శనం కొరకు 500 రూపాయలు పెట్టి కొనుగోలు చేసే భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయాలని పలువురు భక్తులు కోరుతున్నారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నేత చంద్ర శేఖర్ మాట్లాడుతూ 500 రూపాయలు పెట్టి అంతరాలయం దర్శనం కొరకు వచ్చే భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయాలని కోరారు. దీని ఫలితంగా దేవస్థానం ఆదాయం గణనీయంగా పెరుగుతుందని తెలిపారు. దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్, దేవస్థానం ఈవో టి బాపిరెడ్డి వాస్తవాలు పరిశీలించి అంతరాలయం దర్శించుకున్న భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేయాలని కోరారు.

## మారంరెడ్డి శ్రీధర్ రెడ్డి ని పరామర్శించిన ఎమ్మెల్యే

**కోట, మేజర్ న్యూస్:** మండలంలోని దొరువుకట్ట గ్రామానికి చెందిన మారం రెడ్డి శ్రీధర్ రెడ్డి అనారోగ్యంతో శస్త్ర చికిత్స చేసుకుని ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాసెంజర్ కుమార్ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మారంరెడ్డి శ్రీధర్ రెడ్డిని కలసి పరామర్శించారు. సునీల్ కుమార్ తో పాటు తిరుపతి పార్లమెంట్ మైనారిటీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, వెంకన్నపాలెం గ్రామ సర్పంచ్ కోకర్ల మధు యాదవ్ తదితరులు శ్రీధర్ రెడ్డిని పరామర్శించారు.



# కోట దళితవాడలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమం

**కోట, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో వైసీపీ సీఈసీ సభ్యుడు పేర్నాటి శ్యామ్ ప్రసాద్ రెడ్డి, వైసీపీ గూడూరు నియోజకవర్గ ఇంచార్జి ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ల పిలుపు మేరకు కోట మండల పార్టీ అధ్యక్షుడు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి సూచనలతో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. కోట పట్టణానికి చెందిన వైసీపీ నాయకుడు షేక్ మొయిన్ బాషా ఆధ్వర్యంలో కోట దళితవాడలో శనివారం సాయంత్రం జరిగింది. కోటి సంతకాల సేకరణ ఉద్దేశ్యాన్ని ప్రజలకు వివరిస్తూ సంతకాలు సేకరించారు.ఈ సందర్భంగా షేక్ మొయిన్ బాషా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులు వైద్య విద్య అభ్యసించాలన్నా ఉద్దేశ్యంతో రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 17 మెడికల్ కాలేజీలను తీసుకొచ్చి అందులో 7 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని పూర్తిచేసి 5 కళాశాలలో తరగతులు



ప్రారంభించడం జరిగిందన్నారు. పేదలకు వైద్యం అందించాలని ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వైద్య కళాశాలలను ఏర్పాటు చేస్తే, అసంపూర్తిగా ఉన్న కళాశాలల నిర్మాణానికి నిధులు విడుదల చేయకుండా కుట్రపూరితంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిపిపి పేరిట ప్రైవేటీకరణ చేయడం తగదన్నారు. ప్రజాభీష్టం మేరకు చంద్రబాబు నాయుడు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చంటి, పఠాన్ షఫి, పనబాక శిరీష, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్లు తక్షణమే నిలుపుదల చేయాలి – సిఐటియు

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం కార్మిక వర్గాలు హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్లు తక్షణమే నిలుపుదల చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అంగేరి పుల్లయ్య డిమాండ్ చేశారు. శ్రీకాళహస్తి పట్టణం అంబేద్కర్ కూడలి వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఇన్నాళ్ళూ కార్మిక సంఘాలు ఒత్తిడితో లేబర్ కోడ్ల అమలులో జాప్యం చేసిన మోడీ సర్కార్ బీహార్ ఎన్నికల్లో విజయం సాధించిన తక్షణమే ఆచరణలో తీసుకొచ్చిందని పుల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌ను అమల్లోకి తెస్తే కార్మికులు సమ్మె హక్కుతోపాటు అనేక ప్రయోజ నాలను కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ సంస్థలకు చౌకగా శ్రమశక్తిని అందించడం, ఫలితంగా వారు మరిన్ని ఆర్థిక లాభాలను గడించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చిందని మండిపడ్డారు. సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో ఈ నెల 26 వతేదీ జరిగే నిరసన, ఉల్లంఘున కార్యక్రమంలో పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ నాయకులు పెనగడం గురవయ్య, గంధం మణి, ఈశ్వరయ్య, అన్వర్ బాషా తదితరులు పాల్గొన్నారు.










## గరుడ వాహనంపై శ్రీ పద్మావతి

# అమ్మవారి కటాక్షం..

తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో ఆరో రోజైన శనివారం రాత్రి అమ్మవారు శ్రీవారి బంగారు పాదాలు ధరించి గరుడ వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. అశ్వాలు, వృషభాలు, గజాలు ముందు కదులుతుండగా, మంగళవాయిద్యాలు, భక్తుల కోలాటాల నడుమ ఆలయ నాలుగు మాడ వీధుల్లో రాత్రి 7 గంటలకు అమ్మవారి గరుడ వాహన సేవ ప్రారంభమైంది. భక్తులు అడుగడుగునా కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు.

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్**











## మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణకు బీజేపీ నేత స్వాగతం



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మోపిదేవి వెంకటరమణ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి దర్శనార్థం విచ్చేశారు. బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ బి.చంద్రప్ప మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు.

## పాడి రైతులకు శ్రీజ డైరీ ఉచిత మెడికల్ కిట్లు పంపిణీ

**యర్రావారిపాలెం, మేజర్‌న్యూస్:** పాడి రైతులకు శ్రీజ డైరీ ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ కిట్లను పంపిణీ చేసినట్లు పీఐపీ అధికారి కేశవ తెలిపారు. శనివారం కోటకాడ పల్లి పంచాయతీ, తడికిల చేనుపల్లి లో శ్రీజ డైరీ ఆధ్వర్యంలో పాల ఉత్పత్తి దారుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాడి రైతుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని శ్రీజ డైరీ యాజమాన్యం మెడికల్ కిట్లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. వాటిని ఏ విధంగా వినియోగించాలి అని పాడి రైతులకు అర్థమయ్యే విధంగా వివరించారు. అలాగే సూపర్వైజర్ నాగరాజు మాట్లాడుతూ శ్రీజ డైరీ నాణ్యమైన పాలు ప్రజలకు అందజేస్తుందన్నారు. పాడి రైతులకు ఇతర డైరీల కంటే అధిక ధర చెల్లిస్తున్నామన్నారు. అంతే కాకుండా పాల ఉత్పత్తి దారులకు వైద్య సలహాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. పాడి రైతుల శ్రేయస్సు కోసం ప్రతి ఏటా బోనస్, ఇతర గిఫ్టులు అందిస్తున్నామన్నారు. అనంతరం పాలఉత్పత్తిదారుల అవగాహన కార్యక్రమానికి హాజరైన రైతులు అందరికి స్వీట్ బాక్స్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ యాదగిరి, పాలమిత్ర చిన్నప రెడ్డి, పాడి రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



## టీడీపీ అభిమాని కుమార్తెకు 'భువనేశ్వరి' పేరు పెట్టిన భువనమ్మ

**కుప్పం, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ వీరాభిమాని, కుప్పం నియోజకవర్గ వన్యకుల క్షత్రియ యువత అధ్యక్షులు సతీష్ కుమార్తెకు చంద్రబాబు, భువనేశ్వరి పుణ్యంపతుల ఆశీస్సులతో పేరు పెట్టాలని కోరగా పాపకు భువనేశ్వరి చేతుల మీదుగా భువనేశ్వరి అని పేరు పెట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి కుప్పం నియోజకవర్గం నాలుగురోజుల పర్యటనలో ఒక అపూర్వ ఘటన చోటు చేసుకుంది. కుప్పం నియోజకవర్గ వన్యకుల క్షత్రియ యువత అధ్యక్షులు సతీష్, సత్య ద్వితీయ కుమార్తె భువనమ్మ జన్మ నక్షత్రంలో జన్మించటంతో అభిమానంతో చంద్రబాబు, భువనేశ్వరి పుణ్యదంపతుల ఆశీస్సులతో పాపకు భువనేశ్వరి చేతుల మీదుగా భువనేశ్వరి అని తన పేరునే నామకరణం చేయించడంతో భువనేశ్వరికి మనసుకు హత్తుకునే విధంగా ఈ సన్నివేశం కనిపించింది. ఆమె పాపను అష్టైశ్వర్యాలతో నిండు ఆయుషుతో ఉండాలని ఆశీర్వదించడం జరిగింది.



## వైభవంగా అయ్యప్ప పడిపూజ

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** మండలంలోని అనుపల్లి పంచాయతీలో గల రేఖలచేను గ్రామ సమీపంలోని వెలసి ఉన్న జన్మస్థల శివాలయం ప్రాంగణంలో శనివారం రాత్రి అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక అలంకరణలు, దీపాలంకరణల మధ్య భక్తుల భజనలతో పుణ్యక్షేత్రం పులకించింది. అయ్యప్ప నామ కీర్తనలతో ప్రాంగణం మార్మోగింది మాలిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గురుస్వామి చంద్రగిరి చక్రాల చిన్ని స్వామి ఆధ్వరంలో వేద మంత్రోచ్చరణల మధ్య పవిత్ర పడిపూజ ఆధ్యాత్మికత సంతరించుకుంది. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు.



## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఓజిలి, మేజర్‌న్యూస్:** మండలంలోని రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారి తుఫానుగా మారే అవకాశం ఉందిని వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అన్ని గ్రామాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఓజిలి తాసిల్దార్ పద్మావతి ప్రజలకు సూచించారు. గత రెండు రోజులుగా మండలంలో చదురుమధురంగా వర్షాలు కురుస్తున్నాయని తుఫాను తీవ్రత పెరిగే అవకాశాలు ఉన్నందునఅధికారులు పూర్తి సన్నద్ధతతో పనిచేయాలని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ సూచనల మేరకు గ్రామ సచివాలయాల్లో ఉన్న అధికారులు, సిబ్బంది ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించి పరిస్థితులను కంట్రోల్ రూమ్ కు తక్షణమే తెలియజేయాలని ఆదేశించినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని ప్రజలు అప్రమత్తంగా ఉండి అనవసరంగా బయటకు రాకుండా జాగ్రత్తలు పాటించాలని తాసిల్దార్ పద్మావతి సూచించారు. అత్యవసరం ఉంటే తప్పా వర్షాల సమయంలో రైతులు, ప్రజలు బయటికి రాకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా వ్యవహరించాలని కోరారు.



## మెడికల్ కళాశాలలు ప్రైవేటీకరణ చేయడం అమానుషం

### చిత్తూరు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ ఎంసీ విజయనందరెడ్డి

**చిత్తూరు ప్రతినిధి, మేజర్‌న్యూస్:** వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద విద్యార్థులకు వైద్యవిద్యను అందించాలనే ఉన్నత ఆశయంతో మంజూరు చేసిన మెడికల్ కళాశాలలను ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రైవేటు పరం చేయడం అత్యంత దుర్మార్గమని వైకాపా చిత్తూరు నియోజకవర్గ ఇన్చార్జి ఎంసీ విద్యానంద రెడ్డి అన్నారు. శనివారం స్థానిక జిల్లా కోర్టు ఆవరణంలో వైకాపా న్యాయవాదుల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంతకాల సేకరణలో పాల్గొన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన వైద్యకళాశాలలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రైవేటుపరం చేయడం వల్ల అనేకమంది పేద విద్యార్థులు వైద్య విద్యకు దూరం కావాల్సి వస్తుందన్నారు. గతంలో మంజూరు చేసిన మెడికల్ కాలేజీలు ఐదు మినహా మిగిలినవన్నీ పూర్తి చేయడం జరిగిందని ప్రస్తుత ప్రభుత్వం ఐదు కళాశాలలను ప్రభుత్వమే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు కోటి సంతకాల సేకరణ చేపడుతున్నట్లు తెలిపారు. కోటి సంతకాల సేకరణకు ప్రజల నుండి పూర్తిస్థాయిలో మద్దతు లభిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వైకాపా న్యాయవాదుల అసోసియేషన్ నాయకులు సుగుణ శేఖర్ రెడ్డి, డిప్యూటీ మేయర్ న్యాయవాది చంద్రశేఖర్, చక్రవర్తి, సి.వి.రెడ్డి, పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.





## శ్రీకాళహస్తి ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూల్‌లో ఫ్రూట్స్ డే యాక్టివిటీ

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం ఆక్స్‌ఫర్డ్ పబ్లిక్ స్కూల్ లో ప్రీ ప్రైమరీ బ్లాక్‌లో ఫ్రూట్స్ డే ఆక్టివిటీ జరిగింది. ఇందులో భాగంగా స్కూల్ కరస్పాండెంట్ చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొన్నారు. స్కూల్ కరెస్పాండెంట్ చెవిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఫ్రూట్స్ వల్ల ఉపయోగాలను పిల్లలకు తెలియజేశారు. పిల్లలందరూ జంక్ ఫుడ్ తినకూడదు అవి ఆరోగ్యానికి ఎంతో హానికరం అని తెలియజేశారు. ఆరోగ్యకరమైన పండ్లను కూరగాయలను తినాలని పిల్లలకు సూచనలు ఇచ్చారు విద్యార్థినీ విద్యార్థులు ఫ్రూట్స్‌కు సంబంధించిన నమూనా లు చిత్రాలను చిత్రపటాలను వివిధ రకాలు పనులను తీసుకుని వచ్చి చాలా విజయవంతంగా ఫ్రూట్స్ డే జరుపుకున్నారు.




## పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అందరు నాయకులే

### ప్రజాబలం లేకపోయిన పదవుల కోసం పోటీ పడుతున్నారు
### రాజకీయ సభలు విజవంతం కావాలంటే దళితులు. రావాలి
### పదవులు, సంపాదన మాత్రం అగ్రవర్ణాలకే

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** ఎప్పుడు ఏ పార్టీ అధికారంలో ఉంటుందో ఎప్పుడు ప్రతిపక్షంలో ఉంటాందా అన్నది రాజకీయ విశ్లేశులకే తెలియని పరిస్థితి ఆంధ్ర రాష్ట్రంలో నే కాదు భారతదేశం మొత్తం రాజకీయం అంతు భట్టడం లేదు అన్న సంగతీ చూస్తున్నాము. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత హంగు, ఆర్భాటంతో కనీసం వార్డు సభ్యులుగా కూడ గెలవలేని నాయుకులు కూడ స్టేట్ , జిల్లా, పట్టణ పదవులు కోసం పోటీ పడుతున్నారు, దీంతో చూసే వాళ్ళు మాత్రం ఒకటే అంటున్నారు. పదువుల కోసం పోటీపడే వాళ్ళకి కనీసం కొంతైన ప్రజాబలం ఉండాలి. కదా అంటూ సూళ్లూరుపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజలు పెదవులు కొరు కోరుకొంటున్నారు. కొంతమంది చెట్టు పేరు చెప్పి కాయలు అమ్ముకునే చందంగా నేను రెడ్డిని, నేను నాయుడుని , నేను కాపుని, నేను బిసి కులానికి చెందిన నాయకులం మే ఆ పదవులు మాకే దక్కాలి అనడం తప్పా మనం గతంలో పార్టీకి ఏ విధంగా ఉపయోగ పడ్డాము కష్టకాలంలో ప్రజలకు ఏ విధమైన న్యాయం చేశాము అన్నది లేదు . కాని వారి సొంత వ్యాపారాలు చేసుకుంటూ ప్రతి పక్షంలో కుట్టిన తేలు కుదుట్లో ఉన్న సామెతలాగా ఉండిపోయిన కొంత మంది క్రింది స్థాయి నాయకులు పార్టీ అధికారంలోకి రాగానే అందురు నాయకులు అయిపోతారు . పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పార్టీని నడిపించిన నాయకులు కనుమర గై పోయారు, పార్టీ కోసం ఏనాడు పైసా ఖర్చు పెట్టని నాయకులు ఫోటోలకు ఫోజులిస్తూ రాజకీయం చేస్తున్నారు. అంతా మాదే మేము చెప్పిందే ఎమ్మెల్యే చేయాలి అంటూ హుకుం జారీ చేస్తూ అధికారులను భయ పెడుతున్నారు. ఇక పోతే సూళ్లూరుపేట నియోజిక వర్గం యస్.సి . నియోజక వర్గంలో ఉన్న యస్ సి కులానికి చెందిన కొంత మంది సీనియర్ పార్టీ నాయకులు మండల, జిల్లా, స్థాయి పొందే అర్హాత మాకు ఉందంటూ వారి ప్రయత్నాలు వారు చేసుకొంటున్నారు . రాజకీయ సభలు విజయవంతం కావాలంటే దళితులు పార్టీ జెండాలను మెడలో వేసుకుని రావాలి విజల్స్ వేయాలి వారు ఇచ్చే కోర్టర్ మందు . బిరియాని పేకిట్ ఇచ్చి పంపుతారు. అదికూడ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న వారు పట్టణ , గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రింది స్థాయి నాయకుల చేతుల్లో పెడతారన్నది జగమెరిగిన సత్యం. అందులో కూడ కొంత నొక్కి కొంత ఖర్చు చేస్తారు. ఎన్నికల తరువాత పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత మా ఊరికి మేమె నాయకులం అంటూ పెత్తనం చేస్తారు.

రాజకీయ సభలకు రెడ్డి, నాయుడు, కుటుంబ సభ్యులు మాత్రం రారు. కాని పెత్తనం , సంపద , మాత్రం ఆ వర్గాలదే అన్న నానుడు వినిపిస్తుంది. కాని ఆ సామాజిక వర్గానికి పదవులు కావాలి. నాయకులు చేసే ర్యాలీలలో పోలీస్ లాఠీ దెబ్బలు మాత్రం బక్క చిక్కిన యస్.సి కులానికి తగులు తాయి. అక్కడ కనబడని అగ్రవర్ణాలు పదవుల కోసం మాత్రం పోటీ పడతారు. ఎన్నికల సమయంలో భూతుల కాడ చౌక్కాలు చించుకుని నాయకుడు మీద ఉన్న అభిమానంతో ప్రతి ఇంటికి వెళ్ళి మీ ఓట్లు మాకే వేయాలి అంటూ కాళ్ళు అరిగేలా తిరుగు తారు పలితాలు అనంతరం సొమ్ము ఒకరిది సోకు ఇంకొకరిది యస్.సి.లు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉండి పోతారు . ఎమ్మెల్యే, యం పి . పదవులు ఉన్నాయి కదా అంటూ కొంతమంది నాయకులు వేసే ప్రశ్నలు వినిపిస్తున్నాయి ఎమ్మెల్యేలు, పార్లమెంట్ సభ్యులు, రాజ్యసభ సభులు, పదవులు రాష్ట్రంలో ఉన్న అగ్రకులస్తులు కాదు మాకు ఇచ్చింది రిజర్వేషన్ అవకాశం కల్పించింది దళితుల ఆరాధ ధైవం రాజ్యాంగ నిర్మాత మహాను భావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్న సంగతి తెలియని నాయుకులు ఇంకా ఉన్నారు. అదే ప్రశ్నలు జనరల్ లో గెలిచిన ఎమ్మెల్యేలను గూర్చి మాట్లాడరు . ఎందుకంటే వారు అగ్ర కులాలకు చెందిన వారు కాబట్టి కాని అక్కడ వాళ్ళ పెత్తనం చెల్లదు గనుక కాభట్టి యస్ సి నియోజక వర్గాల మీదనే వీరి పెత్తనం అంటూ ప్రజల నుంచి గుస గుసలు వినిపిస్తున్నాయి.

# సమయపాలన పాటించని సమావేశాలు ఎందుకు..?

## సర్వసభ్య సమావేశంలో సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సింగల్ విండో చైర్మన్



**పెనుమూరు, మేజర్‌న్యూస్** మండల సర్వసభ్య సమావేశాన్ని సమయపాలన పాటించని సమావేశాలు ఎందుకు నిర్వహిస్తారని పెనుమూరు మండలం సింగల్ విండో చైర్మన్ శ్రీనివాసులు సర్వసభ్య సమావేశంలో సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పెనుమూరు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో నీలకంఠేశ్వర్ రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని ప్రారంభించారు. ఈ సమావేశంలో ఎంపీపీ హేమలత సురేష్ రెడ్డి శాఖ వారీగా సమావేశాన్ని ప్రారంభించారు. మొదటగా ఉద్యానవన శాఖ అధికారులు మాట్లాడుతూ మండలంలో రైతులకు అన్నదాత సుఖీభవ, కిసాన్ యోజన పథకం కింద రైతుకు రుణమాఫీ అందించామని అలాగే యూరియాను రైతు సేవ కేంద్రం ద్వారా అందిస్తున్నామన్నారు. యూరియా కొనుగోలు చేసే రైతులు పంట సాగు కోసమే యూరియాను వాడాలని పశుగ్రాసం కొరకు యూరియాను వాడకూడదని రైతులకు తెలియజేశారు. అనంతరం మొదటిసారిగా సమావేశానికి హాజరైన సింగల్ విండో చైర్మన్ శ్రీనివాసులను వేదికపై ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సర్వసభ్య సమావేశానికి అధికారులు నిర్వహించిన ప్రోటోకాల్ ప్రకారం ఉదయం 10:30 గంటలకు సమావేశం ప్రారంభం అవుతుంది అన్నారు. అయితే అధికారులు ప్రజాప్రతినిధులు సమయపాలన పాటించకుండా సమావేశాలు ఎందుకు నిర్వహిస్తున్నారు అంటూ నా ఆయన సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన రామకృష్ణాపురం సర్పంచ్ దూది వెంకటేష్ మాట్లాడుతూ ఇది రాజకీయ వేదిక కాదని అధికారుల ప్రజాప్రతినిధుల సమావేశం అని మొదటిసారి వచ్చావు నీకు తెలియదు అంటూ ఆయన అన్నారు. అనంతరం పశువైద్యాధికారి మాట్లాడుతూ మండలంలో పశువులకు గాలికొంటు వ్యాధులు చదవకుండా టీకాలు అందించామని అదేవిధంగా ప్రతి పాడి రైతులకు పశువుల కొనుగోలు కోసం రైతులకు బ్యాంకు రుణాలు అందిస్తున్నారని అనంతరం సమావేశంలో సామాజిక ఆరోగ్య అధికారి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి పంచాయతీలో ఏఎన్ఎం ల ద్వారా ఇంటింటి సర్వేల ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు దీర్ఘకాలిక వ్యాధులపె ఎప్పటికప్పుడు చికిత్సలు అందిస్తున్నామన్నారు. అలాగే వచ్చే నెల డిసెంబర్ ఒకటో తేదీ నిర్వహించే పల్స్ పోలియో కార్యక్రమాన్ని ప్రజా ప్రతినిధులు అధికారులు సహకరించి విజయవంతం చేయాలని సూచించారు. అనంతరం సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మండలంలో ఎక్కువగా గుండెపోటు నివారణకై ప్రభుత్వం అందిస్తున్న 45 వేల రూపాయల టీకాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని తెలిపారు అదే విధంగా మండలంలో గర్భవతులు పిల్లల కాన్పుకై సమాజానికి కేంద్రానికి వస్తున్నారని అయితే గర్భవతులు బాలింత సమయంలో ఆరోగ్య కేంద్రంలో ఉండేందుకు సౌకర్యాలు లేకపోవడం



వల్ల కొంత మంది ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్ళిపోతున్నారని తెలియజేశారు. జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని కలెక్టర్ ఆదేశాల మేరకు ఆరోగ్యంగా పరిసర ప్రాంతాలను 10 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులు జరుగుతూ ఉన్నాయని త్వరలోనే 10 పడకల షెల్టర్ను ప్రారంభించినట్లు తెలిపారు. అనంతరం ఎంపీడీవో నీలకంటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మండలంలో విద్యార్థుల కోసం ఆధార్ ఆన్లైన్ సెంటర్లను ప్రారంభించామని పెనుమూరు శాతంభాకం స్వామి రెడ్డిపల్లి గ్రామాలలో సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్లచే విద్యార్థులకు ఆధార్ బయోమెట్రి విధానాన్ని, ఆధార్ లో పేర్లు , చిరునామా, మార్పులకు ప్రారంభించామని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో వయోవృద్ధులు ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దొరస్వామి యాదవ్, మండల శాఖ అధికారులు, ఎంపీటీసీలు ,సర్పంచులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ



**కుప్పం, మేజర్ న్యూస్:** రామకుప్పం మండల పరిధిలోని అటవీ సరిహద్దు గ్రామాల్లో ఏనుగు దాడుల తో పంట నష్టపోయిన రైతులకు భువనేశ్వరి నష్టపరిహారం చెక్కులను అందజేశారు. మండలంలో ఏనుగు దాడుల్లో పంట నష్టపోయిన 61 మంది రైతులకు రూ.4,70 లక్షలు అందజేశారు. ఏనుగు దాడుల్లో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం తరఫున నష్టపరిహారం అందించినట్లు ఎఫ్ ఆర్ ఓ జయశంకర్ పేర్కొన్నారు.

## 50 శాతం సబ్సిడీ ధరలపై పశువుల దాణ పంపిణీ

**సత్యవేడు మేజర్ న్యూస్:** మండలంలో పాడి రైతులకు 50 శాతం సబ్సిడీ ధరలపై పశువులు దాణ పంపిణీ చేస్తామని తిరుపతి జిల్లా సత్యవేడు మండలం ఇరుగుళం పశు వైద్యాధికారి డాక్టర్ దయాకర్ పేర్కొన్నారు.పాడి రైతులకు అవసరమైన పశు వుల దాణ అందుబాటులో ఉందన్నారు.ఇందులో భాగంగానే ఇరుగుళం పశు వైద్యశాలల 190 బ్యాగులు,సత్యవేడు ఏడి కార్యాలయంలో 90 బ్యాగులు అందుబాటులో ఉన్నట్టు ఆయన చెప్పారు.ఇదేగాక నవంబర్ 24వ తేదీ మరో వంద బ్యాగులు పశువుల దాణ సిరణంబుదురు పశువైద్యశాలలో అందుబాటులో ఉంటుందన్నారు.50 కేజీల పశువుల దాణ 50 శాతం సబ్సిడీ పోను పాడు రైతులు 580 రూపాయలు చెల్లించాల్సి ఉందన్నారు. ఒక ఆధార్ కార్డుపై రెండు బ్యాగులు పాడి రైతులకు ఇవ్వడం జరుగుతుందన్నారు.అవసరమైన వారు సమీప పశు వైద్యశాలకు వెళ్లి పశువుల దాణ తీసుకోవచ్చును అన్నారు.మరిన్ని వివరాల కోసం 9581400505 మొబైల్ నెంబర్ను సంప్రదించాలన్నారు.

# మహిళలు స్వయం శక్తితో ఎదగాలన్నదే నా ఆకాంక్ష

## 4వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో నారా భువనేశ్వరి

**కుప్పం,మేజర్ న్యూస్:** మానవసేవయే మాధవసేవ అని ఎన్టీఆర్ నమ్మారని, దాన్నే ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆచరిస్తోందని నారా భువనేశ్వరి అన్నారు. ట్రస్ట్ ద్వారా ఆపన్నులకు చేయూత అందిస్తున్నమని చెప్పారు. మహిళలు స్వశక్తితో ఎదిగి సత్తా చాటాలని సూచించారు. 4వ రోజు కుప్పం నియోజకవర్గం పర్యటనలో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో నారా భువనేశ్వరి పాల్గొన్నారు.

**ఆపన్నులకు అండగా ఎన్టీఆర్ ట్రస్ట్**

కుప్పంలో ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వయం ఉపాధికి చేయూత కార్యక్రమంలో నారా భువనేశ్వరి పాల్గొని 48 కుట్టు మిషన్లు, 30 తోపుడు బండ్లు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....ఎన్టీఆర్ ట్రస్ట్ సమాజసేవకే అంకితం. ట్రస్ట్ ద్వారా నాలుగు బ్లడ్ బ్యాంకులు నిర్వహిస్తున్నాం. 5 లక్షల రక్తదాన కేంద్రాల ద్వారా 9 లక్షల మందికి సురక్షితమైన రక్తదానం చేస్తున్నాం. తలసేమియా వ్యాధిగ్రస్తులకు అండగా నిలబడుతున్నాం. ఎన్టీఆర్ సంజీవని క్లీనిక్ ద్వారా 2 లక్షల మందికి పైగా ఉచిత వైద్య సేవలు అందించాము. మొబైల్ క్లీనిక్స్ ద్వారా గ్రామీణ ప్రాంత వాసులకు మెరుగైన వైద్యం అందిస్తున్నాము. 2,114 మంది చిన్నారులకు విద్య అందిస్తున్నాం. విద్యార్థులకు స్కాలర్ షిప్ ల కోసం రూ.మూడున్నర కోట్లు ఖర్చు చేశాం. కుప్పంలోని స్త్రీ శక్తి స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా 7,775 మహిళలకు టైలరింగ్ , జూట్ బ్యాగ్, మగ్గం, చికెన్ కారీ వర్క్, బ్యూటీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం జరిగింది. ఎన్టీఆర్ సుజల పథకం కింద మూడు క్లస్టర్లు నడుస్తున్నాయి. న్యూట్రిఫుల్ యాప్ ను అందుబాటులోకి తెచ్చాం. సీఎం చంద్రబాబు మహిళా పక్షపాతి. మహిళలు ఆర్థికంగా బలంగా ఉండాలని అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారు. మహిళల ఆర్థిక ప్రగతిలో భాగంగానే స్వయం ఉపాధిలో శిక్షణ అందిస్తున్నాము అన్నారు.









## వైభవంగా శ్రీ విజయ గణపతి దేవస్థానకుంభాభిషేకం



**పెనుమూరు, మేజర్‌న్యూస్**

పెనుమూరు మండలం ఓబయ్య గారిపల్లి గ్రామంలో శనివారం జరిగిన శ్రీ విజయ గణపతి దేవస్థానం, నాగదేవత నూతన విగ్రహ ప్రతిష్ట, గాలిగోపురం మహా కుంభాభిషేక ఉత్సవంలో వైభవంగా నిర్వహించారు . ఈ మహోత్సవ కార్యక్రమానికి కూటమి ప్రభుత్వం చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ , చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని , పూతలపట్టు ఎమ్మెల్యే కె. మురళీమోహన్ , తెదేపా చిత్తూరు పార్లమెంటు అధ్యక్షుడు సీఆర్ రాజన్ మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు , మండల మాజీ ఎంపీపీ వీరపల్లి హరిబాబు నాయుడు అతిథులుగా పాల్గొన్నారు. వీరికి అర్చకులు సాంప్రదాయ బద్ధంగా పూర్ణకుంభంతో స్వాగతం పలికి గణపతి స్వామి వారికి ప్రత్యేక పూజలు అర్చనాలను చేపట్టారు. అనంతరం కూటమి ప్రభుత్వం ఎమ్మెల్యేలు ఆలయ గాలిగోపురం మహోత్సవాలలో కలస పూజ హోమాలలో పాల్గొన్నారు. అనంతరం అర్చకులు వారికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కుటుంబ ప్రభుత్వం నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.